http://www.agnidharanews.com

అగ్నిధార

మంగళవారం 18 ఫిబ్రవరి 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# అర్హులందరికీ రేషన్ కార్డులు

- కొత్త రేషన్‌కార్డుల జారీ ఆపొద్దు
- కొత్త రేషన్ కార్డులు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలి
- అందుకు అవసరసమైన ఏర్పాట్లను వెంటనే చేయాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో త్వరితగతిన ఈ ప్రక్రియను ప్రారంభించాలి
- గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా అవగాహన కల్పించాలి




హైదరాబాద్

తెలంగాణలో నూతన రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాల్సిందే అని సీఎం స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి... ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈరోజు (సోమవారం) సీఎం రేవంత్ రెడ్డి సివిల్స్ సప్లైస్ శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సివిల్ సప్లైస్‌కు సంబంధించిన ఉన్నతాధికారులతో పాటు ఆ శాఖ మంత్రి - మిగతా3లో

## ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం



**హైదరాబాద్ :** ఫార్ములా-ఈ రేసు కేసులో దర్యాప్తును అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ముమ్మరం చేసింది. తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా-ఈ ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఈవో)ల మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటు చేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలో గత నెలలో ఎఫ్ఈవో సీఈఓ ఆల్బర్టోకు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఇవాళ లండన్ నుండి వర్చువల్‌గా ఆల్బోర్టోను ఏసీబీ విచారిస్తోంది. విచారణలో భాగంగా సీజన్ 9 చెల్లింపులు , లెటర్ ఆఫ్ ఇంటెంట్, లాంగ్ ఫార్మ్ అగ్రిమెంట్ గురించి ఏసీబీ అధికారులు ఆల్బోర్టోను ప్రశ్నిస్తున్నారు.



## ప్రత్యేక హెూల్డింగ్ జోన్లను ఏర్పాటు

- ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటన... రైల్వే శాఖ కీలక నిర్ణయం
- అత్యధిక రద్దీ కలిగిన 60 స్టేషన్లలో శాశ్వత హెూల్డింగ్ జోన్ల ఏర్పాటు
- స్టేషన్లలో రద్దీ నియంత్రణకు ఏఐని వినియోగించుకోనున్న రైల్వే శాఖ

## కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి

52 కోట్ల మంది పుణ్య స్నానాలు

ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాకు రికార్డుస్థాయిలో భక్తులు

జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా

ఈ నెల 26 వరకు కొనసాగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమం



## కాంగ్రెస్ నుంచే బీసీ ముఖ్యమంత్రి అవుతాడు




టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్.

ఈ ఐదేళ్లు రేవంత్ రెడ్డే తెలంగాణకు సీఎంగా ఉంటారు

ఏదో ఒక రోజు తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని కూడా చూస్తాం

హైదరాబాద్

టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఏదో ఒక రోజు కాంగ్రెస్ నుంచి ఒక బీసీ ముఖ్యమంత్రి అవుతాడన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. ఈ ఐదేళ్లు రేవంత్ రెడ్డే తెలంగాణకు సీఎంగా ఉంటారని వ్యాఖ్యానించిన మహేష్ గౌడ్.. ఏదో ఒక రోజు తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని కూడా చూస్తామన్నాను. అది కూడా కాంగ్రెస్ నుంచే బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడని వ్యాఖ్యానించారు. అదే సమయంలో కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడటం కరెక్టా అని ప్రశ్నించారు మహేష్ గౌడ్. దశాబ్దాలు దేశంలో అధికారంలో - మిగతా3లో



సంకెళ్లతో మోదీ కార్టూన్..

## తమిళ వెబ్ పత్రికపై కేంద్రం వేటు

- భారతీయ వలసదారులకు సంకెళ్లు వేసి పంపుతున్న అమెరికా
- ట్రంప్ ముందు మోదీ సంకెళ్లతో కూర్చున్నట్టు కార్టూన్ ప్రచురించిన 'వికటన్'
- కేంద్ర సమాచార మంత్రికి ఫిర్యాదు

# కమలంలో అంతర్గత పోరు

బీజేపీలో మళ్లీ రచ్చ మొదలైందంటూ వార్తలు

అధ్యక్షుల నియామకంపై విమర్శలు పీక్ స్టేజ్‌కు చేరుకున్నాయి.

హైదరాబాధ్

తెలంగాణ బీజేపీలో మళ్లీ రచ్చ మొదలైందంటూ వార్తలు గుప్పుమంటున్నాయి. పార్టీలో సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా అధ్యక్షుల నియామకంపై విమర్శలు? పీక్ స్టేజ్‌కు చేరుకున్నాయి. మొదటి విడతలో 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించిన కాషాయ పార్టీ? రెండో విడతలో నలుగురు పేర్లు ప్రకటించింది. దీంతో అధ్యక్షుల సంఖ్య 23కి చేరింది. మిగిలిన జిల్లాల్లో అధ్యక్ష ఎంపికను పెండింగ్‌లో పెట్టి ఊరిస్తూ వస్తోంది. అయితే అధ్యక్షుల ప్రకటనలో ఊరిస్తోందా.. లేక అనుకున్న వారికి ఇచ్చేందుకు యత్నాలా అనే వార్తలు గుప్పుమంటున్నాయి. తాజాగా ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలతో? ఆ వాదనలకు ఆజ్యం పోసినట్లు అయ్యిందనే కామెంట్స్ జోరుగా వినిపిస్తున్నాయిమహిళలకే పెద్దపీట వేస్తామంటూ ప్రేమ ఒలకబోసిన కమలం పార్టీ..ఇప్పటి వరకూ ప్రకటించిన 23 జిల్లాల అధ్యక్షుల్లో కేవలం ఒక్క మహిళకే అవకాశం ఇచ్చి..విమర్శలపాలవుతోంది. సంగారెడ్డి



## ఆ వ్యాఖ్యలతో మాకేంటి సంబంధం

కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జై రాం రమేష్

అది శామ్ పిట్రోడో వ్యక్తిగత అభిప్రాయం

దానితో పార్టీకి సంబంధం లేదు

శామ్ పిట్రోడో చేసిన వ్యాఖ్యలు పార్టీపై

## పార్లమెంటులో అబద్ధం చెప్పిన ఎంపీ..

# ఫైన్ విధించిన కోర్టు

ఇండియాలో పలువురు నేతలు ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు చేయడం సర్వసాధారణం. అదే పార్లమెంటులో అబద్ధపు ఆరోపణలు చేస్తే మాత్రం తీవ్రంగా పరిగణిస్తారు. కానీ ఇలాంటి అబద్ధపు ఆరోపణలు పార్లమెంటులో చేయడం ఇతర దేశాల్లో నేరంగా పరిగణిస్తారు. ఈ క్రమంలోనే సింగపూర్‌లో భారత సంతతికి చెందిన ప్రతిపక్ష నేత ప్రీతమ్ సింగ్‌ను పార్లమెంటరీ కమిటీ ముందు అబద్ధం చెప్పిన ఆరోపణలపై కోర్టు దోషిగా నిర్ధారించింది. దీనికి సంబంధించి ఆయనకు 14,000 సింగపూర్ డాలర్లు (దాదాపు 9 లక్షల రూపాయలు) జరిమానా విధించింది.



**జైలు శిక్ష లేదా..**

సింగపూర్ రాజ్యాంగం ప్రకారం ఒక ఎంపీ పార్లమెంటులో అబద్ధం చెప్పినట్టైతే ఆయనకు కనీసం ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తారు. లేదంటే కనీసం 10,000 సింగపూర్ డాలర్ల జరిమానా విధించబడుతుంది. ఈ విధంగా శిక్ష పొందిన ఎంపీ తన సీటును కూడా కోల్పోయే ఛాన్సుంది. దీంతోపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడు అవుతారు. అయితే ఈ ఎంపీకి జరిమానా తక్కువ ఉండటం వల్ల వచ్చే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేసేందుకు ఛాన్స్ ఉందని అక్కడి ఎన్నికల సంఘం తెలిపింది. దీంతో ఈ కఠినమైన శిక్ష నుంచి భారత సంతతి సింగపూర్ ఎంపీ తప్పించుకోగలిగాడు. దీంతోపాటు ఆయన వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేయవచ్చు.

**ఇండియాలో మాత్రం..**

సింగపూర్‌లో 48 ఏళ్ల మాజీ వర్కర్స్ పార్టీ ఎంపీ రయీస్ ఖాన్‌పై ఆయన 2021లో తప్పుడు ఆరోపణలు చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈ విషయంపై పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు ప్రారంభించి, ఆయన అబద్ధపు ఆరోపణలు చేశారని నిర్ధారించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్లమెంట్లలో అబద్ధం చెప్పిన విషయంలో రూల్స్ వేర్వేరుగా ఉన్నాయి. భారతదేశంలో ఎవరైనా ఎంపీ ఉద్దేశపూర్వకంగా అబద్ధం చెప్పినట్లయితే, అది రుజువైతే, అతనిని పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయవచ్చు. తీవ్రత ఆధారంగా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు.

**ఇతర దేశాలలో ఎలాగంటే..**

బ్రిటిష్ పార్లమెంటులో అబద్ధపు ఆరోపణలు చేయడం నేరంగా పరిగణిస్తారు. ఒక ఎంపీ పార్లమెంటులో అబద్ధం చెబితే, అతనిపై జరిమానా, జైలు శిక్ష లేదా సభ్యత్వం రద్దు చేయడం వంటి తీవ్రమైన శిక్షలు ఉంటాయి. బ్రిటన్‌లో పార్లమెంటరీ కార్యకలాపాలను మోసం చేయడం చాలా తీవ్రమైనదిగా పరిగణించబడుతుంది. అమెరికా పార్లమెంటులో కూడా అబద్ధం చెప్పడం తీవ్రమైన నేరంగా ఉంటుంది. పార్లమెంటులో అబద్ధం చెప్పిన ఎంపీ నేరపూరిత అభియోగాలను ఎదుర్కొంటారు.

# ఆ వ్యాఖ్యలతో మాకేంటి సంబంధం

**న్యూఢిల్లీ:** భారత్ కు చైనా శత్రువు కాదంటూ ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై తమకేమీ సంబంధం లేదని అంటోంది ఈ వ్యవహారంపై జాతీయ కాంగ్రెస్ పార్టీ. దీనిపై కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జై రాం రమేష్ స్పందించారు. అది శామ్ పిట్రోడో వ్యక్తిగత అభిప్రాయమని, దానితో పార్టీకి సంబంధం లేదన్నారు. శామ్ పిట్రోడో చేసిన వ్యాఖ్యలు పార్టీపై ఎటువంటి ప్రభావం చూపదని జై రాం రమేష్ క్లారిటీ ఇచ్చారు. చైనాపై శామ్ పిట్రోడా వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఖచ్చితంగా భారత జాతీయ కాంగ్రెస్ అభిప్రాయాలు కావన్నారు. చైనా అతిపెద్ద విదేశాంగ, భద్రత విధానంతో పాటు మనకు ఆర్థిక సవాలుగా మిగిలిపోయింది అని జైరాం రమేష్ పేర్కొన్నారు. దీనికి తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు జై రాం రమేష్ కాగా, పొరుగు దేశం చైనాను శత్రువులా చూడొద్దని సంచలన వ్యాఖ్యలు చేసిన శామ్ పిట్రోడో.. లేదంటే చైనా నుంచి వచ్చే ముప్పు ఊహించని విధంగా ఉంటుందని హెచ్చరించారు.



భారత్ తన వైఖరి మార్చుకొని చైనాను శత్రువులా చూడటం మానుకోవాలని సూచించారు. తొలినుంచి చైనాతో భారత్ అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరి ఇరుదేశాల మధ్య శత్రుత్వాన్ని పెంచుతోందని శామ్ పిట్రోడా తాజాగా ఓ వార్తాసంస్థకు ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. చైనా నుంచి భారత్‌కు ఏం ముప్పుందో తనకు అర్థం కావడం లేదన్నారు. చైనా పట్ల మన దేశ వైఖరి మొదటిరోజు నుంచి ఘర్షణాత్మకంగానే ఉందన్నారు. ఇప్పటికైనా భారత్ వైఖరిని మార్చుకోవాలని సూచించారు.ఇది కేవలం చైనా విషయంలోనే కాదని, ఇతర దేశాలకు కూడా వర్తిస్తుందని చెప్పారు. అమెరికా కూడా చైనాను శత్రువులా చూస్తూ భారత్‌కు కూడా అదే అలవాటు చేస్తోందని విమర్శించారు. గతంలో కూడా పలు అంశాలపై పిట్రోడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తాను ఇరకాటంలో పడి కాంగ్రెస్ పార్టీని కూడా ఇరకాటంలో పడేశారు. కాగా, భారత్,చైనా సంబంధాలు అంతంత మాత్రమే ఉన్న వేళ పిట్రోడా చైనాను ఎక్కువ చేసి చూపిస్తూ మాట్లాడడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీజేపీ నేతలు పిట్రోడాపై ఫైర్ అవుతున్నారు. దాంతో కాంగ్రెస్ దిగివచ్చింది. తమ పార్టీకి శామ్ పిట్రోడో వ్యాఖ్యలతో ఎటువంటి సంబంధం లేదంటూ జై రాం రమేష్ వ్యాఖ్యానించడం అందుకు ఉదాహరణ.

## జయలలిత ఆస్తులు తమిళ ప్రభుత్వానికే

# 4 వేల కోట్లు వరకు ఉంటుందని అంచనా

**చెన్నై :** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే అధినేత్రి దివంగత జయలలితకు సంబంధించిన ఆస్తులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు సీబీఐ కోర్టు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యింది. ఈ నేపథ్యంలోనే 27 కేజీల జయలలిత బంగారు ఆభరణాలతోపాటు వజ్రాలు, వజ్రాల హారాలు, పచ్చలు, వెండి వస్తువులన్నీ కలిపి 3 భారీ ట్రంకు పెట్టెల్లో బెంగళూరు నుంచి చెన్నైకి చేరుకున్నాయి. ఈ ఆభరణాల్లో 1.2 కిలోల బంగారు వడ్డానం, 1.5 కిలోల బంగారు ఖడ్గం, బంగారు కిరీటం, బంగారు పెన్ను తదితర వస్తువులు ఉన్నాయి. ట్రెజరీ బాక్సుల్లో మొత్తం రూ.2,20,384 పాత కరెన్సీ నోట్లను కూడా తీసుకొచ్చారు. ఈ నోట్లను తీసుకొని చెల్లుబాటయ్యే కరెన్సీని తమిళనాడు ప్రభుత్వానికి అందజేయాలని ఆర్బీఐని కోర్టు కోరింది. కోర్టు జప్తు చేసిన చీరలు, చెప్పులు ముందుగానే తిరిగి ఇచ్చేసిన విషయం తెలిసిందే.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జయలలిత 2014లో దోషిగా తేల్చారు. ఆమె ఆస్తులతోపాటు చెన్నై, తంజావూరు, చెంగల్‌పట్టు, తిరువళ్లూరు, తిరువారూరు, తూత్తుకుడిలో 1526.16 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఆరు కంపెనీల ఆస్తులను కూడా అధికారులు జప్తు చేశారు. ఆ తర్వాత హైకోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అయితే 2016లో రాష్ట్రానికి సంబంధించిన అప్పీలు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగానే జయలలిత కన్నుమూశారు. జప్తు చేసుకున్న సమయంలో ఈ ఆస్తుల విలువను 913.14 కోట్లుగా అధికారులు మదింపు వేయగా.. అది నేడు కనీసం రూ.4,000 కోట్లుగా ఉండొచ్చని అనధికారికంగా తెలుస్తోంది.అధికారులు జప్తు చేసినవాటిల్లో పొలాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 11,300 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టీవీలు, 8 వీసీఆర్‌లు, 740 జతల పాదరక్షలు, 610 వెండి వస్తువులు,





27 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నాయి. 7,040 గ్రాముల 468 వజ్రఖచిత బంగారు ఆభరణాలతో కలిపి మొత్తం 1606 వస్తువులను ట్రంకు పెట్టెల్లో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియ శుక్రవారం జరిగింది. శనివారానికి ఆ రాష్ట్ర అధికారులు సరిచూసుకోవడంతో న్యాయసంబంధ వ్యవహారం పూర్తిగా ముగిసిందని కిరణ్ జవళి వివరించారు.బెంగళూరు పరప్పన అగ్రహార జైలులో ఇప్పటి వరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10,000 చీరలు, 750 జతల చెప్పులు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు తదితరాలను తీసుకు వెళ్లేందుకు భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్ఎన్ మోహన్ సమక్షంలో వాటిని అధికారులకు అప్పగించారు.

**మేమే వారసులం.. మాకే ఆస్తులు అప్పగించాలి**


తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్ణాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు అత్యున్నత సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం కొట్టేసింది. అక్రమాస్తుల కేసు విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు, ఆస్తులు భద్రపరచడం, సిబ్బంది నియామకం తదితరాలకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.13 కోట్లు కర్ణాటకకు సమకూరినట్లు కర్ణాటక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ జవళి తెలిపారు.

## సంకెళ్లతో మోదీ కార్టూన్..

## తమిళ వెబ్ పత్రికపై కేంద్రం వేటు

**రెండు రోజులుగా నిలిచిపోయిన 'వికటన్' ప్రసారాలు**

సరైన పత్రాలు లేకుండా తమ దేశంలో నివసిస్తున్న వారిని వెనక్కి పంపుతున్న అమెరికా వారికి సంకెళ్లు వేస్తుండటం తీవ్ర విమర్శలకు కారణమైంది. ఇప్పటి వరకు భారత్ చేరుకున్న మూడు విమానాల్లోని వలసదారులకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ఇంత జరుగుతున్నా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెదవి విప్పకపోవడాన్ని ప్రశ్నిస్తూ తమిళనాడు డిజిటల్ మ్యాగజైన్ 'వికటన్' ఈ నెల 10న ప్రచురించిన కార్టూన్ తీవ్ర వివాదాస్పదమైంది.



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు మోదీ సంకెళ్లతో కూర్చున్నట్టుగా ఉన్న కార్టూన్‌ను ప్రచురించింది. ఇది మోదీని కించపరిచేలా ఉందంటూ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఈ నెల 15న కేంద్ర సమాచార మంత్రి ఎల్.మురుగన్‌కు, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో గత రెండు రోజులుగా 'వికటన్' పోర్టల్ ప్రసారాలు నిలిచిపోయాయి. దీంతో స్పందించిన 'వికటన్' యాజమాన్యం.. వెబ్‌సైట్ బ్లాక్ కావడానికి గల కారణాలు తెలుసుకుంటున్నట్టు తెలిపింది. కేంద్ర సమాచార మంత్రిత్వశాఖను సంప్రదిస్తామని పేర్కొంది. మరోవైపు, వెబ్‌సైట్‌ను నిలిపివేయడాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, తమిళిగ వెట్రి కళగం పార్టీ నేత, ప్రముఖ నటుడు విజయ్, కాంగ్రెస్ పార్టీ తమిళనాడు చీఫ్ సెల్వపెరుంతగై సహా పలువురు ఖండించారు. బీజేపీ ఫాసిస్టు ధోరణికి ఇంతకుమించిన ఉదాహరణ అక్కర్లేదని దుమ్మెత్తి పోశారు.

## ఢిల్లీలో ప్రభుత్వాన్ని నడిపే సామర్థ్యం గల నేతలు బీజేపీలో లేరు

**బీజేపీ నుండి గెలిచిన ఎమ్మెల్యేల్లో ఎవరికీ పాలనా సామర్థ్యం లేదని చురక**


**48 మందిలో ఒక్కరిపై కూడా మోదీకి విశ్వాసం లేదన్న అతిషి**

**ప్రభుత్వాన్ని నడిపే సత్తా లేనివారు ప్రజల అభివృద్ధి కోసం ఎలా పని చేస్తారని ప్రశ్న**

ముఖ్యమంత్రి పదవిని చేపట్టి ప్రభుత్వాన్ని నడిపే సామర్థ్యం గల నేతలు ఎవరూ లేనందునే బీజేపీ ఇంకా అభ్యర్థిని ప్రకటించడం లేదని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత అతిషి ఎద్దేవా చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దాదాపు పది రోజుల క్రితం వెలువడ్డాయి. విజయం సాధించిన బీజేపీ... సీఎం అభ్యర్థిని మాత్రం ఇంకా ఖరారు చేయలేదు. ఈ నేపథ్యంలో అతిషి స్పందించారు. ఎన్నికల్లో గెలుపొందిన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేల్లో ఒక్కరిపై కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విశ్వాసం లేదని విమర్శించారు. అందుకే కొత్త ముఖ్యమంత్రిని ప్రకటించడానికి బీజేపీ వెనుకడుగు వేస్తోందన్నారు. దేశ రాజధానిలోనే ప్రభుత్వాన్ని నడిపే సత్తాలేని వారు ఇక ప్రజల అభివృద్ధి కోసం ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. కాగా, ఈ నెల 20న కొత్త ప్రభుత్వం కొలువుదీరనుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

## చైనా మన శత్రువు కాదు..

**శామ్ పిట్రోడో మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ: తరచు వివాదాస్పద వ్యాఖ్యలతో రాజకీయ దుమారం రేపే కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా నుంచి వచ్చే ముప్పు ఊహించని విధంగా ఉంటుందని, చైనాను శత్రువుగా చూడటం భారత్ మానుకోవాలని సూచించారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ ఘాటుగా స్పందించింది. చైనా పట్ల కాంగ్రెస్‌కు ఉన్న అతిమోహానికి పిట్రోడా వ్యాఖ్యలు అద్దంపడుతున్నాయని పేర్కొంది. చైనా పట్ల భారత్ ఘర్షణాత్మక వైఖరి ప్రదర్శిస్తోందని, ఇకనైనా భారత్ తన వైఖరి మార్చుకోవాలని పిట్రోడా సూచించారు. "చైనా నుంచి భారత్‌కు వచ్చే ముప్పు ఏమిటో నాకు అర్థం కావడం లేదు. అమెరికా చైనాను తరచు శత్రువుగా పేర్కొంటూ భారత్‌కు కూడా అదే అలవాటు చేస్తోంది. ప్రస్తుతం అన్ని దేశాలు ఏకటాటిపైకి రావాల్సి సమయం ఆసన్నమైంది. ఘర్షణాత్మక వైఖరి అవసరం లేదు. మొదట్నించీ మనం అవలభింస్తున్న ఘర్షణాత్మక వైఖరి కొత్త శత్రువులను సృష్టిస్తోంది. భారత్‌కు సరైన మద్దతు దక్కడం లేదు. మనం ఈ వైఖరిని మార్చుకోవాలి. చైనాను శత్రువుగా ఊహించుకోవడం మానుకోవాలి" అని ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో శామ్ పిట్రోడా అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కలిసి చైనా నుంచి ఎదురయ్యే ముప్పును అదుపు చేయగలరా అని అడిగిన ప్రశ్నకు శామ్ పిట్రోడా ఈ సమాధానం ఇచ్చారు.

మండిపడిన బీజేపీ

చైనాను శత్రువుగా చూడటం మానుకోవాలని, డ్రాగెన్ నుంచి వచ్చే ముప్పే ఏమిటో తనకు అర్థం కావడం లేదని శామ్ పిట్రోడా చేసిన వైఖ్యలపై బీజేపీ గట్టి సమాధానం ఇచ్చింది. చైనా పట్ల కాంగ్రెస్ అతిమోహానికి 2008లో చైనా కమ్యూనిస్టు పార్టీతో కుదుర్చుకున్న అవగాహనే (%మీూఖ%) కారణమని విమర్శించింది. 40,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనాకు ధారాదత్తం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ డ్రాగెన్ నుంచి ముప్పును గుర్తించడం లేదని బీజేపీ జాతీయ ప్రతినిధి తుహిన్ సిన్హా అన్నారు. మరో నేత అజయ్ అలోక్ సైతం ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ సలహాదారు శామ్ పిట్రోడా అని, చైనా పీపుల్స్ లిబరేషన్ పార్టీతో రాహల్ గాంధీ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని, యూఎన్ఎస్‌సీలో భారత్ సభ్యత్వాన్ని చైనాకు జవహర్‌లాల్ నెహ్రూ కట్టబెట్టారని, కాంగ్రెస్‌కు, చైనాకు మధ్య మైత్రీబంధం చాలా పాతదని చురకలు వేశారు.

## కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి...

యూపీలోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. కోట్లాదిగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలో కుంభమేళా ప్రారంభమైన గత నెల 13వ తేదీ నుంచి ఇప్పటి వరకూ రికార్డు స్థాయిలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించినట్లు అధికారులు వెల్లండించారు. త్రివేణి సంగమంలో ఇప్పటి వరకూ 52 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ ప్రకటించింది. దీంతో ప్రపంచంలోనే ఇంత మంది భక్తులు పాల్గొన్న మొదటి కార్యక్రమంగా కుంభమేళా రికార్డు సృష్టించింది. కాగా, జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా... ఈ నెల 26 వరకు కొనసాగనుంది. దాదాపు 45 రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 40 కోట్ల మంది భక్తులు వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ముందుగా అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు.

## ప్రత్యేక హెూల్డింగ్ జోన్లను ఏర్పాటు



దేశ రాజధాని న్యూఢిల్లీలో రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లేందుకు ప్రయాణికులు పోటెత్తారు. ఈ నేపథ్యంలో జరిగిన తొక్కిసలాటలో పదుల సంఖ్యలో మృతి చెందారు. రైలు వద్ద, ప్లాట్‌ఫాంపై గందరగోళంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వే స్టేషన్‌లలో రద్దీని నియంత్రించే ఉద్దేశంలో భాగంగా ప్రత్యేక హెూల్డింగ్ జోన్లను ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ సిద్ధమైనట్లుగా సమాచారం. దేశవ్యాప్తంగా అత్యధిక రద్దీ కలిగి ఉండే 60 రైల్వే స్టేషన్‌లలో శాశ్వత హెూల్డింగ్ ప్రాంతాలను నిర్మించాలని కేంద్ర రైల్వే శాఖ నిర్ణయించినట్లుగా సమాచారం. రైల్వే స్టేషన్‌లలో రద్దీ నియంత్రణ, విపత్తు నిర్వహణ కోసం కృత్రిమ మేధ (ఏఐ)ని వినియోగించుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లుగా సమాచారం. ఈ మేరకు స్థానిక అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ప్రయాణికులు హెూల్డింగ్ ప్రాంతాల వద్దకు వెళ్లడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకోసం గుర్తులు, ఆయా హెూల్డింగ్ ప్రాంతాలకు వెళ్లడానికి ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయనున్నారు.

# భక్త జనసంద్రంగా మారిన పెద్దగట్టు

**సూర్యాపేట:** శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. 'ఓ లింగ%ౌ%ఓ లింగా' నామస్మరణతో పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు.

జాతరలో కీలకమైన దేవరపెట్టె

కాగా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా ఆదివారం అర్ధరాత్రికి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టుకు చేర్చారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేసారంలోని మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్నా, గొర్ల, కులస్తులతోపాటు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేషరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ మళ్లింపు

ఇక, పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్- విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నామని కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు




వెళ్లే వాహనాలు కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు పంపుతారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా అదే మార్గంలో కోదాడ వద్ద జాతీయ రహదారితో కలవనున్నాయి. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపు ఉంటుంది.

### గుడి చుట్టూ ప్రదక్షిణ

ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత భక్తులు గంపలను నెత్తిపై పెట్టుకొని కాళ్లకు గజ్జెలు కట్టుకొని గొర్రెలకు అలంకరణ చేసి లింగమంతుల స్వామి గుడి చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణలు చేశారు. కుటుంబ సభ్యులంతా ప్రదక్షణలో పాల్గొన్నారు. అనంతరం గుట్టపైన జంతు బలులు జరిగాయి. సోమవారం ఆరు లక్షలకు పైగా భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు.


### జాతరలో నేడు

సోమవారం తెల్లవారుజాము నుంచి గుట్ట వద్ద భక్తులు పసుసు, కుంకుమతో బోనాన్ని అలంకరించుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి దేవుళ్లకు బోనాలు సమర్పిస్తారు. బోనాల సమర్పణ సందర్భంగా ఆలయం కిటకిటలాడనుంది. పెద్దసంఖ్యలో భక్తులు హాజరవుతారని అంచనా. ఇందుకు తగ్గట్టుగా అధికారులు, దేవాలయ సమన్వయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

# కమలంలో అంతర్గత పోరు

-మొదటిపేజీ తరువాయి

అవకాశం ఇవ్వకపోవడంతో మహిళా నేతల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందట. అంతేకాదు? పార్టీలో పనిచేసే వారికి కాకుండా? ఇతరులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు కూడా ముందు నుంచే వినిపిస్తున్నాయి.సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని భారతీయ జనతా పార్టీ చెబుతోంది. గ్రామీణ స్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నామని చెప్పుకుంటోంది. అందుకు భిన్నంగా నేతల తీరు కనిపిస్తోందని సొంత పార్టీలో చర్చ జరుగుతోందట. ఇప్పటికే.. బూత్, మండల స్థాయిలో కమిటీలను సైతం ఏర్పాటు చేశామని.. అందులో భాగంగానే ఆయా జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తున్నామని రాష్ట్రనాయకత్వం చెబుతున్న మాట. ఇప్పటికే 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించామని చెబుతున్న కాషాయ పార్టీ.. చెబుతున్న లెక్కలకు.. చేసే పనులకు పొంతన లేకుండా వ్యవహరిస్తోందని.. సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారట. తాజాగా మరో నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించడంతో మళ్లీ రచ్చ మొదలైందని పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. పార్టీలో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న రాజాసింగ్ వంతు వచ్చింది. ప్రకటించిన నాలుగు జిల్లాల్లో గోల్కొండ జిల్లాకు సంబంధించిన అధ్యక్షుడు నియామకం అంశంలో.. ఆయన రాష్ట్ర బీజేపీ నాయకత్వాన్ని ఎడాపెడా ఉతికి ఆరేశారట. ఎంఐఎం, బీఆర్ ఎస్ తో కుమ్మక్కై తిరిగిన.. ఉమా మహేంద్రకు? అధ్యక్ష పదవి ఎలా కట్టబెడతారంటూ మండిపడ్డారట. ఇప్పటికే అధ్యక్షులను ప్రకటించిన జిల్లాల్లో? మెజారిటీ జిల్లాల్లో అసంతృప్తి?. పీక్ స్టేజీలో ఉన్న నేపథ్యంలో రాజాసింగ్ చేసిన కామెంట్స్.. హాట్‌గా మారాయనే వార్తలు గుప్పుమంటున్నాయి. అసలే.. ఎంపిక విషయంలో ఇబ్బందుల్లో ఉన్న అధిష్టానానికి? రాజాసింగ్ లాంటి వ్యక్తి ప్రశ్నలతో ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందంటూ ప్రచారం సాగుతోంది.తెలంగాణ బీజేపీ అంటే అందరికీ ఠక్కున గుర్తొచ్చేది ఎమ్మెల్యే రాజాసింగ్ పేరు. ఆ పార్టీలో ఆయన ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్నారు. ప్రత్యర్థులను తనదైన శైలిలో ఇరకాటంలో పెట్టే వ్యక్తిగా రాజాసింగ్‌కు ఫాలోయింగ్ కూడా ఉంది. అలాంటి వ్యక్తి.. సొంతపార్టీపై చేసిన హాట్ కామెంట్స్.. రాష్ట్ర నాయకత్వానికి కొరకరాని కొయ్యగా మారాయనే టాక్ నడుస్తోంది. రాజాసింగ్ అంటే..ఒక మతానికి ఫైర్ బ్రాండ్‌గా చెబుతుంటారు. బీజేపీకి సంబంధించిన హిందువులు? ఆయన్ను అమితంగా ఇష్టపడుతారు. అలాంటి నేతకు.. ఇప్పుడు పార్టీలో ఆదరణ కరువైందనే వార్తలు గుప్పుమంటున్నాయి. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడ కూడా రాజాసింగ్ కనిపించకపోవటంతో? వస్తున్న వార్తలకు మరింత బలం చేకూరునట్లు అవుతోంది.ఇక్కడే.. అసలైన ట్విస్ట్ ఉంది. నిజంగానే పార్టీ నేతలు? రాజాసింగ్‌ను దూరం పెడుతున్నారా.. లేక పార్టీ వ్యవహారాలు నచ్చక ఆయనే దూరంగా ఉంటున్నారా అనే చర్చ జోరుగా సాగుతోంది. ఉన్న ఫలంగా మరోసారి.. రాజాసింగ్ సొంత



పార్టీపై సంచలనమైన వ్యాఖ్యలు చేయడంతో? ఆ పార్టీలో సంస్థాగతంగా ఏం జరుగుతోందో తెలియని గందరగోళ పరిస్థితుల్లోకి పార్టీ శ్రేణులు వెళ్లారనే టాక్ బలంగా వినిపిస్తోందిజిల్లాల అధ్యక్షుల నియామక అంశంలో? ఎంపీలు, ఎమ్మెల్యేలు.. వారి వారి నియోజకవర్గాలలో కొందరి పేర్లు ప్రతిపాదిస్తూ వారికే అధ్యక్ష పదవులు ఇవ్వాలని అధిష్టానానికి సూచనలు చేశారట. అందులో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా తన నియోజకవర్గంలోని గోల్కొండ జిల్లాకు ఎస్సీ లేదా బీసీ నేతని జిల్లా అధ్యక్షుడుగా నియమించాలని అధిష్టానానికి సూచనలు చేసినట్టుగా తెలుస్తోంది. కానీ.. ఎంఐఎం, బీఆర్ఎస్ తో తిరిగిన ఉమా మహేందర్‌క అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారట. అంతేకాదు.. రెండు రోజులు పార్టీ నాయకత్వానికి డెడ్ లైన్ కూడా ఇచ్చారనే ప్రచారం సాగుతోంది. ఈలోగా అధ్యక్షుడి అంశంలో పార్టీ నిర్ణయం మార్చుకోకపోతే .. తామేంటో చూపిస్తామంటూ హెచ్చరికలు కూడా జారీ చేశారట.గోల్కొండ జిల్లా అధ్యక్షుడి ఎంపికపై రాజాసింగ్ ఆడియో రిలీజ్ చేశారు. అందులో.. తనపై ఎంత కుట్ర కోణం దాగి ఉందో తెలుస్తుందంటూ హాట్ కామెంట్స్ చేశారు. అధిష్టానానికి మాతో పని లేదని అనుకుంటున్నారా..? మాతో అవసరం లేదని అనుకుంటున్నారా.. అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసేశారు. హిందూ ధర్మాన్ని ఆచరించడం నేర్చుకున్నాను తప్ప? కొంతమంది చేస్తున్నట్టుగా బ్రోకరిజాన్ని నేర్చుకోలేదనంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. హిందూ ధర్మం కాని బ్రోకరిజం వల్లే?? తెలంగాణలో ఎప్పుడో అధికారంలోకి రావాల్సిన పార్టీ వెనుకబడిపోయిందనేది రాజాసింగ్ వాదనగా తెలుస్తోంది. కొంతమంది ఉన్నంతకాలం.. తెలంగాణలో అధికారంలోకి రావడం కష్టమేనంటూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు రాజాసింగ్. అవసరమైతే? పార్టీ నుంచి వెళ్లిపోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని.. తమకు పదవులు ముఖ్యం కాదంటూ.. పార్టీ నాయకత్వానికి చురకలు అంటించారు రాజాసింగ్.గత అసెంబ్లీ ఎన్నికల్లో.. బీసీ ముఖ్యమంత్రి నినాదంతో కమలదళం ఎన్నికలకు వెళ్లింది. మిషన్-90 లక్ష్యంతో.. 90 స్థానాలు సాధిస్తామని చెప్పుకొచ్చిన కమలం నేతలు?తొమ్మిది సీట్లు కూడా సాధించలేకపోయారు. అదే అంశంపైనా రాజాసింగ్ ఫైనల్ టచ్ కూడా ఇచ్చేపారేశారు. తన బ్రాడ్ కాస్టింగ్ మీడియా గ్రూపులో.. పార్టీని, పార్టీ నాయకత్వాన్ని టార్గెట్ చేస్తూ మెసేజ్ రిలీజ్ చేశారు. పార్టీలో బీసీ నినాదంపైనా రాజాసింగ్ గట్టిగానే విమర్శలు చేశారు. బీసీల పార్టీ అంటారు. బీసీ ముఖ్యమంత్రి అంటారు.. కానీ?స్టేట్ అధ్యక్షుడు, బీజేపీఎల్పీ ఫ్లోర్ లీడర్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా వేరే కులస్తులను నియమించారని.. ఇంకెక్కడి బీసీలంటూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు.. కాంట్రవర్రీగా మారాయట. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన కులగణనపై ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకునే అవకాశం ఉందని పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.జిల్లాల అధ్యక్షుల నియామకం కావొచ్చు.. బీజేపీలో బీసీలకు ప్రాధాన్యత అంశంలో కావొచ్చు? రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను బిజెపి అధిష్టానం ఎలా తీసుకుంటుందనే అంశం ఉత్కంఠగా మారింది. తన అవసరం పార్టీకి లేదా.. పార్టీ నుంచి వెళ్లమంటే ?ఈ క్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్లిపోతానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై.. రాష్ట్రనాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోనుందే చర్చ సాగుతోంది.

## సికింద్రాబాద్ అయిపోయో... ఇక హైదరాబాద్...

**హైదరాబాద్ :** నాంపల్లి రైల్వే స్టేషన్ భవనాలను త్వరలో కూల్చి వేయనున్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద ఈ స్టేషన్ ను కూల్చి వేసి కొత్త స్టేషన్ ను నిర్మించనున్నారు. రూ.309 కోట్ల వ్యయంతో అప్‌గ్రేడ్ పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో మరమ్మతుల పనులు కొనసాగుతున్నాయి. భాగ్య నగరానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనాలను అధికారులు ఇప్పటికే నేలమట్టం చేశారు. ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. 1952లో కట్టిన సికింద్రాబాద్ స్టేషన్ ప్రధాన భవనాలను రైల్వే అధికారులు రెండు రోజుల క్రితం కూల్చివేశారు. అలాగే రాబోయే కొద్ది రోజుల్లో నాంపల్లిలోని చారిత్రాత్మకమైన హైదరాబాద్ దక్కన్ స్టేషన్ ను కూడా త్వరలో మరమ్మతుల చేపట్టనున్నారు.అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద నాంపల్లి రైల్వే స్టేషన్ ఎంపికైంది. దాదాపు రూ.309 కోట్ల వ్యయంతో అప్ గ్రేడ్ పనులు ప్రారంభించనున్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ భవనంపై ఓ రైల్వే సీనియర్ అధికారి మాట్లాడారు. స్టేషన్ ప్రధాన భవనం అధ్వాన్నంగా ఉందన్నారు. పైన స్లాబ్ నుంచి పెచ్చులు కింద ఊడి పడుతున్నాయని తెలిపారు. 'దీంతో రైల్వే సిబ్బంది ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రైల్వే స్టేషన్ కు ప్రతి రోజు దాదాపు 40 వేల మంది వరకు రాకపోకలు కొనసాగిస్తుంటారు. హైదరాబాద్ స్టేషన్ మరమ్మతులు పనులు త్వరగ చేపట్టి.. ప్రయాణికులు సౌకర్యవంతంగా స్టేషన్ కు వచ్చేలా చూడాలి' అని అధికారి తెలిపారు.నాంపల్లి రైల్వే స్టేషన్ ను 1907లో ఉస్మాన్ అలీ ఖాన్ కాలంలో నిర్మించారు. అయితే నాంపల్లి రైల్వే స్టేషన్ ను కూల్చి వేయాలనే నిర్ణయం కొందరిని నిరూత్సాహపరుస్తుంది. ప్రసిద్ధి చెందిన నాంపల్లి దక్కన్ రైల్వే స్టేషన్ వారి జ్ఞాపకాలను బాధకు గురిచేస్తుంది.2022 జూలైలో జరిగిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల సందర్భంగా నాంపల్లి రైల్వే స్టేషన్ లో ఫోటో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర సమరయోధుల చిత్రాలు ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారు. అలాగే స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఈ స్టేషన్ నుంచి రైళ్లలో ప్రయాణించిన రోజులను ప్రజలు గుర్తు చేసుకున్నారు.

## కాంగ్రెస్ నుంచే బీసీ ముఖ్యమంత్రి అవుతాడు

-మొదటిపేజీ తరువాయి

ఉన్న కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలో ఒక్క బీసీ వ్యక్తిని కూడా ఎందుకు ముఖ్యమంత్రిని చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించిన సంగతి తెలిసిందే. శనివారం నల్లగొండ బీజేపీ కార్యాలయంలో మాట్లాడిన కిషన్‌రెడ్డి.. తెలంగాణలో ఇప్పటివరకూ బీసీ వ్యక్తిని ఎందుకు ముఖ్యమంత్రిగా చూడలేకపోయామనే కోణాన్ని లేవనెత్తుతూ.. అందుకు కాంగ్రెస్ పార్టీనే కారణమని విమర్శించారు. దీనికి బదులుగా టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నుంచి బీసీ వ్యక్తిని సీఎంగా చూస్తామన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో కీలకమైన ఆదేశాలు జారీ చేశారు సీఎం. వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుకు అవసరసమైన ఏర్పాట్లను వెంటనే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో త్వరితగతిన ఈ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. అందులో ప్రధానంగా ఉమ్మడి ఏడు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికల కోడ్ లేదు. ఈ మూడు జిల్లాల్లో వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. దీంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు నిమఘ్నమై ఉన్నారు. గత జనవరి 26నే ప్రతిష్టాత్మకమై నాలుగు పథకాలను ప్రారంభించింది సర్కార్. అందులో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిర ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు శ్రీకారం చుట్టింది. అందుకోసం గ్రామాల వారీగా ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకున్నారు. జాబితాలను సిద్ధం చేయగా.. ఈలోపే జనవరి 29 ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ వచ్చింది. దీంతో రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలకు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ క్రమంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు బ్రేక్ పడినట్లైంది. అయితే కోడ్ లేని మూడు జిల్లాలో రేషన్ కార్డులను జారీ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేసింది.%తీవఝుత్ప్ర-తీష్ఆశీఅఝితీసం.యజూస్త్ర %దీంతో రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే గ్రామాల వారీగా జాబితాలు సిద్ధం అయ్యాయి. ఇది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం పెద్దలు చెబుతున్నారు. ఎన్నికల కోడ్‌తో రేషన్ కార్డుల జారీ నిలిచిపోవడంతో ప్రజలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేసుకుంటున్న పరిస్థితి. దీనిపై కూడా ఈరోజు సమీక్షలో మాట్లాడిన సీఎం.. ప్రజలు మళ్లీ దరఖాస్తులు చేసుకోకుండా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మొత్తానికి కోడ్ అమలులోనే మూడు జిల్లాలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలుకానుంది.

## మెట్రో సెకండ్ ఫేజ్ లో నయా టెక్నాలజీ

హైదరాబాద్

హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్‌లో సరికొత్త టెక్నాలజీ ఆవిష్కరణలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. మేడ్చల్, శామీర్‌పేట్ కారిడార్లు కొత్త రూపురేఖలు సంతరించుకోబోతున్నాయి. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భూగర్భ కారిడార్ నిర్మాణానికి హైదరాబాద్ మెట్రో ప్లాన్ చేస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో హైదరాబాద్ మెట్రో సారథ్యంలో సాంకేతిక నిపుణులు, అధికారులు కొత్త మెట్రో మార్గాలను రూపొందించేందుకు కసరత్తు ప్రారంభించారు. 23 కిలోమీటర్ల ప్యారడైజ్-మేడ్చల్ కారిడార్, 22కిలో మీటర్ల జేబీఎస్- శామీర్‌పేట్ ప్రతిపాదిత కారిడార్ అలైన్‌మెంట్లకు సంబంధించిన కసరత్తు పూర్తి చేశారు. జేబీఎస్ నుండి మేడ్చల్, జేబీఎస్ నుండి శామీర్ పేట్ మెట్రో కారిడార్ లకు డీపీఆర్ ల తయారీకై అవసరమైన వివిధ రకాల సర్వే పనులు జోరుగా సాగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్‌ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.డీపీఆర్ ల తయారీకి ముఖ్యంగా మూడు రకాలైన అధ్యయనాలు అవసరమని మెట్రో అధికారులు గుర్తించారు. ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు (జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్), పర్యావరణ ప్రభావ అధ్యయనం (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్). ట్రాఫిక్ సర్వేకి సంబంధించిన అధ్యయనంలో ఈ కారిడార్ లలో ప్రస్తుతం జరుగుతున్న రోజు వారీ ప్రయాణాల సంఖ్య, భవిష్యత్‌లో జరగబోయే రోజు వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణాల్లో ఎంత శాతం మెట్రో రైలుకు మారే అవకాశం, వివిధ మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల ప్రయాణ సాంద్రత వంటి అనేక అంశాలు మెట్రో అధికారులు పరిశీలిస్తున్నారు.ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న గాలి పరిశుభ్రత, గాలిలో ఉన్న ధూళికణాల శాతం, కాలుష్య కారకాల నిర్ధారణ, శబ్ద కాలుష్యం, నీటి వనరులు, వృక్ష, జంతుజీవాల జీవ వైవిధ్యం, జీవనాధారభ్రుతులపై ప్రాజెక్టు చూపే ప్రభావం వంటి అంశాలు పరిశీలన చేయవలసి ఉంటుందని హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.ఇక భూసామర్థ్య పరీక్షల్లో ఈ మార్గాలలో ఉండే వివిధ రకాల మట్టి మరియు రాతి పొరల నమూనాలు, వివిధ నిర్మాణాలకు కావాల్సిన భూ సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. భూగర్భంలో నిక్షిప్తమైన నీటి లెవెల్స్ అంచనాలు, భూకంపాలు ఏర్పడే అవకాశాలు వంటి విషయాలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి మెట్రో స్తంభాలు, స్టేషన్లు, ఇతర నిర్మాణాలను ఎంత బలంగా డిజైన్ చేయాలో నిర్ణయిస్తారు. సాధారణంగా ప్రతి అర కిలోమీటర్‌కు ఒక బోర్ హోల్ చొప్పున భూసామర్థ్య పరీక్షల నమూనాలు తీసుకోవడం జరుగుతోంది. ఒక్కొక్క బోర్ హోల్ ను ఏభై నుండి వంద అడుగుల లోతు వరకు డ్రిల్లింగ్ చేసి, ఏ స్థాయిలో భూమి గట్టి తనంగానీ లేదా రాతి పొరలు తగులుతాయో పరిశీలిస్తామని మెట్రో ఎండీ చెప్పారు.ఇప్పటికే హెచ్‌ఎండీఏ, జాతీయ రహదారుల సంస్థ వారు కొన్ని భూ సామర్థ్య అధ్యయనాలు చేపట్టడం వల్ల, ఇప్పుడు మెట్రో సంస్థ వారు జేబీఎస్ ? మేడ్చల్ మార్గంలో 25 చోట్ల, జేబీఎస్ ? శామీర్ పేట్ మార్గంలో 19 చోట్ల ఈ భూసామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని మెట్రో ఎండీ తెలిపారు. వీటిలో మేడ్చల్ మార్గంలో 14 చోట్ల, శామీర్ పేట్ మార్గంలో 11 చోట్ల ఇప్పటికే పరీక్షలు పూర్తయ్యాయని ఈ నెలాఖరులోగా మొత్తం అన్ని జాగాల్లో ఈ పరీక్షలు పూర్తవుతాయని చెప్పారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణించే విధంగా ఈ మెట్రో కారిడార్లను నిర్మించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ అధ్యయనాలు అన్నీ పూర్తి చేసి మార్చి నెలాఖరుకు శంషాబాద్ విమానాశ్రయం ? ఫ్యూచర్ సిటీ మార్గంతో సహా ఈ మూడు మెట్రో మార్గాల డీపీఆర్ లను సంపూర్ణ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి సమర్పిస్తామని హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాత డీపీఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని వెల్లడించారు.

## తెలంగాణలో ఊపందుకున్న క్యాస్ట్ పాలిటిక్స్

**హైదరాబాద్,** : కీయాల్లో కులాల ప్రస్తావన చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అసలు ప్రధాని మోదీ బీసీ కులానికి చెందిన వ్యక్తి కాదని వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్‌పై బీజేపీ భగ్గుమంది.ఇటీవల తెలంగాణలో కులగణన జరిగింది. ఈ నివేదికను సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అప్పటినుంచి ప్రభుత్వంపై విమర్శలు పెరిగాయి. ప్రభుత్వానివి కాకి లెక్కలని బీఆర్ఎస్ విమర్శించింది. కానీ బీజేపీ మాత్రం కొత్త అంశాన్ని తెరపైకి తీసుకొచ్చింది. ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ లాంటివారు ప్రశ్నించారు. దీనికి తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా.. బీసీలు.. ముఖ్యంగా హిందువులు నష్టపోతారని సంజయ్ పదేపదే వ్యాఖ్యానిస్తున్నారు. బీజేపీ ఓబీసీలను ముఖ్యమంత్రులను, ప్రధానులను చేస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం మోసం చేస్తుందని కమలం నేతలు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్.. ప్రధాని కుల ప్రస్తావన తీసుకొచ్చారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టుకతో బీసీ కాదు. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. నేను చాలా జాగ్రత్తగా ఈ పదం వాడుతున్నా. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. మోదీది పుట్టుకతో ఉన్నత కులం. కానీ 2001లో ముఖ్యమంత్రి అయ్యాక ఆయన కులాన్ని బీసీ కులాల్లో కలుపుకున్నారు అని' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 14న శుక్రవారం నాడు రేవంత్ ఈ కామెంట్స్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు వరుసగా కౌంటర్లు ఇచ్చారు. రాహుల్ గాంధీ కులం ఏంటని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ కులగణనపై తాము ప్రశ్నిస్తుంటే.. మోదీ కుల ప్రస్తావన ఎందుకని ప్రశ్నించారు. ఇదే అంశంపై రెండ్రోజులుగా బీజేపీ నేతలు మాటల దాడి

## సంపాదకీయం

# అదానీపై అమెరికా దర్యాప్తు లేనట్టే!

అదానీ గ్రూపు కంపెనీ గ్రీన్ ఎనర్జీలో అక్రమంగా 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని గత ఏడాది నవంబరులో వచ్చిన ఆరోపణలు తీవ్ర సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం ఆంధ్రా, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల అధికారులకు అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థ రూ. 2100 కోట్లు లంచాలుగా ఇచ్చిందని ఈ అక్రమాలను గత ఏడాది నవంబరులో జో బైడెన్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు అమెరికా న్యాయశాఖ గుర్తించింది. న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఈమేరకు అభియోగాలు మోపడంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ, మరో ఏడుగురిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈ వ్యవహారంలో అమెరికాలోని ఫారెన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సిపిఎ) ఉల్లంఘన జరిగినట్టు అమెరికా ఏజెన్సీలు ప్రకటించాయి. ఈ ఆరోపణలు రుజువైతే అదానీ గ్రూపులోని సంబంధిత నిందితులు శిక్షను అనుభవించాల్సి ఉంటుం ది. కానీ డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాక ఏ చట్టం కింద అదానీని ప్రాసిక్యూట్ చేయాల్సి ఉందో ఆ చట్టం అమలునే డొనాల్డ్ ట్రంప్ నిలిపివేశారు. దీని వెనుక ట్రంప్‌తో మోడీకి ఉన్న మైత్రి కారణం కావచ్చని ఆరోపణలు కూడా వస్తున్నాయి. సరిగ్గా ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు బయలుదేరే ముందే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. ట్రంప్‌తో భేటీ సందర్భంగా అదానీ వ్యవహారం ప్రస్తావనకు వచ్చిందా? అన్న ప్రశ్నకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇలాంటి వ్యక్తిగత స్థాయి అంశాలు చర్చించబోరని కూడా సమాధానం ఇచ్చారు. 'భారత్ ఓ ప్రజాస్వామ్య దేశం, వసుధైక కుటుంబం అనేది మా సంస్కృతి. ప్రపంచం మొత్తం మా కుటుంబం అనుకొంటాం. ప్రతి భారతీయుడిని మా వాడిగానే భావిస్తాం. ఇద్దరు దేశాధినేతలు ఎప్పుడూ వ్యక్తిగత స్థాయి అంశాలను చర్చించరు' అని అదానీ వ్యవహారంపై ఎటూ తేల్చకుండా తెలివిగా దాట వేశారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ప్రధాని తన స్నేహితుడిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. మిత్రుడి జేబు నింపడం మోడీకి జాతి నిర్మాణం అవుతుంది. అప్పుడు లంచాలు ఇవ్వడం, జాతి సంపదను దోచుకోవడం, వ్యక్తిగత అంశాలుగా మారిపోతాయి' అని రాహుల్ ఎద్దేవా చేయడం ఈ సందర్భంగా గమనార్హం. మరోవైపు అదానీ స్కామ్ జో బైడెన్ అధికారంలో ఉన్నప్పుడు బయటపడింది కాబట్టి, జో బైడెన్ పాలనంటే ఎప్పుడూ అగ్గిమీద గుగ్గిలం అయ్యే ట్రంప్ ఈ వ్యవహారాన్ని పక్కనపెట్టే అవకాశం ఉంది. మరోవైపు అదానీపై జో బైడెన్ కార్యవర్గ వైఖరిని తప్పుపడుతూ ఆరుగురు చట్టసభ్యులు అటార్నీ జనరల్ పామ్‌బోండీకి లేఖలు రాయడం చర్చనీయాంశంగా మారింది. ఇవన్నీ గమనిస్తుంటే అదానీ గ్రూపు ఒక విధంగా దోషత్వం నుంచి పునీతులైనట్టు కనిపిస్తోంది. ఇక చట్టాల సంగతి ఎలా ఉన్నా పాలకుడు మనవాడైతే ఆ చట్టాలు చట్టుబండలుగా మారతాయనడానికి అదానీ వ్యవహారం ఒక ఉదాహరణ. దీనికి సాక్షంగా అమెరికాలో విదేశీ అవినీతి కార్యకలాపాల చట్టం (ఎఫ్‌సిపిఎ 1977) అమలును నిలిపివేయడం చెప్పుకోదగిన అంశం. ఇక భారత ప్రభుత్వం కూడా అదానీపై వల్లమాలిన అవ్యాజ ప్రేమను ఒలకబోస్తోంది. అదానీకి చెందిన సౌరవిద్యుత్ ప్రాజెక్టుకోసం సరిహద్దు భద్రతా నిబంధనలనే మార్చి వేసింది. భారతపాకిస్థాన్ సరిహద్దుకు కేవలం కిలోమీటరు దూరంలో ఉన్న గుజరాత్‌లోని ఖావ్‌డాలో అదానీ సౌరవిద్యుత్ ఉత్పత్తి ప్లాంటునే 2020 లో ప్రధాని మోడీ ఆవిష్కరించడం మరో విశేషం. రక్షణ శాఖ నిబంధనల ప్రకారం దేశసరిహద్దు నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో భారీ ప్రాజెక్టులు, నిర్మాణాలు, రోడ్లు నిర్మించరాదు. కానీ అదానీ ప్రాజెక్టు విషయంలో ఈ నిబంధనలన్నీ అటకెక్కిపోయాయి. అదానీపై గతంలో కూడా స్టాక్ మార్కెట్‌ను మోసం చేసి, విదేశాల్లో నెలకొల్పిన డొల్లకంపెనీల ద్వారా తన డబ్బుతో తన షేర్లే కొని వాటి విలువను కృత్రిమంగా పెంచారని, ఆ విధంగా కుబేరుడయ్యారని అదానీ వ్యవహారంపై హిండెన్‌బర్గ్ బయటపెట్టింది. ఈ నివేదిక వెలువడిన వెంటనే అదానీ గ్రూపు షేర్ల విలువ రూ. 19.2 లక్షల కోట్ల నుంచి రూ. 6.8 లక్షల కోట్లకు పడిపోయింది. ఆమేరకు మదుపర్లు భారీగా నష్టపోయినా మార్కెట్ పర్యవేక్షక సంస్థ సెబి అదానీ గ్రూపు ఎలాంటి తప్పు చేయలేదని కితాబిచ్చింది. దీంతో సెబి నిర్ధారణను సుప్రీం కోర్టు ధ్రువపర్చడంతో అదానీ నిర్దోషిగా బయటపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీతో అదానీకి చాలా సన్నిహితం కొనసాగుతుండడం అదానీ వ్యవహారాలకు శ్రీరామరక్ష అన్న ఆరోపణలు బలంగా ఉంటున్నాయి. నరేంద్ర మోడీ మొట్టమొదటిసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత అదానీ విమానంలోనే తిరిగి గుజరాత్ వెళ్లారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు మోడీ స్వయంగా సిఫారసు చేసి శ్రీలంక, బంగ్లాదేశ్‌ల్లో అదానీకి మేలు కలిగించే ప్రయోజనాలు కల్పించారని కూడా కథనాలు వెలువడ్డాయి. అదానీ బొగ్గు స్కామ్‌ను కొన్ని నెలల క్రితం ప్రముఖ బిజినెస్ డైలీ ఫైనాన్షియల్ టైమ్స్ సంచలన వార్తా కథనం బయటపెట్టింది. ఇండోనేషియా నుంచి తక్కువ క్యాలరీలు కలిగిన నాసిరకం బొగ్గును కొనుగోలు చేసి ఎక్కువ క్యాలరీలు కలిగిన బొగ్గుగా నమ్మించి తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టాన్‌జెడ్‌కో)కి అమ్మచూపడం ఈ బొగ్గుస్కామ్ అసలు బండారం. దీనిలో అదానీ సంస్థ మధ్యవర్తులకు 300 కోట్ల డాలర్లు ముట్టచెప్పినట్టు ఫైనాన్సియల్ టైమ్స్ ధ్రువీకరించింది. ఇలా ఎన్ని బయటపడినా అదానీకి ఏ దోషాలు అంటకపోవడం, కడిగిన ముత్యంలా బయటపడడం కేంద్రంలోని పెద్దల అండదండలే కారణం అన్న వ్యాఖ్యలు వస్తున్నాయి.

# దళిత బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ




అంటరాని తనంపై ఆయన అలు పెరుగని పోరాటం చేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు. జాతిపిత మహాత్మునిచే గౌరవింప బడినాడు. తాను నమ్మిన సత్యాలను అందరికీ తెలిపి సమాజంలో చైతన్యం తేవడానికి నిస్వార్థసేవ చేశాడు. దళిత స్త్రీల స్థాయిని దిగజార్చి, దేవాలయాల్లో దేవతలకు అంకితమైన అవివాహిత మహిళలు దేవదాసీలుగా, జోగినులుగా, పార్వతు లుగా, జీవితాలను అంకితం చేసే జోగినీ వ్యవస్థ రద్దు, బాల్య వివాహాల వ్యతిరేకత, దళితులలో విద్యా వ్యాప్తి, అసమానత లేని సమాజం కోసం అవిశ్రాంత కృషి చేశాడు. మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందు వులం..' అని గర్వంగా చాటాడు. అంటరాని వారుగా దూరంగా ఉంచ బడిన వారిని "ఆది హిందువులు"గా భారత దేశంలో తొట్టతొలుత నివసించిన సంతతిగా ఆయన నొక్కి చెప్పాడు. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో దళితో ద్యమానికి బాటలు వేసిన ఆ మహానేతనే భాగ్యరెడ్డి వర్మ. హరిజన పదం తెలంగా ణ ప్రాంతంలో వ్యాప్తిలో లేని కాలంలో ఆది హిందువు లుగా, ఆది ఆంధ్రులుగా, ఆది భారతీయులుగా నిమ్నవర్గ ప్రజలు తమను తాము ప్రకటించు కోవాలని కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు, మాడపాటి హనుమంతరావుల సహకారంతో భాగ్యరెడ్డి వర్మ ప్రచారం చేశాడు. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ సంస్థానానికే పరిమితం కాక, తెలుగు నేలపై పలు ప్రాంతాలకూ విస్తరించాడు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22, 1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్క ర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. హైదరాబాదు సంస్థా నంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరా బాదు ప్రాంతంలో సంఘ సంస్కర ణలకై కృషి చేశాడు. మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన జన్మించిన భాగ య్యకు,1888 నవంబరులో వారి కుటుంబ గురువు భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామ కరణం చేశాడు. ఆయన కుల శైవమత గురువు బోధనలు చేసేవారు. ఆర్యులు హిందూ దేశానికి వలస రాకముందు, అస్పృశ్యులుగా సమాజంచే ముద్ర వేయబడిన ఆది హిందువులే పాలకులని గురువు వాదం. "రెడ్డి" అన్నది పాలకుడనే అర్థం గల "రేడు" అనే పదం నుంచి ఉద్భవించిందని, అందుచేతనే మాదిరి వెంకయ్యగారి భాగ్యయ్యకు రెడ్డిని జత చేశానని ఆయన చెప్పారు. ఆ తర్వాత 1913లో మాదిరి భాగ్యరెడ్డి హిందూ సమాజానికి చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా ఆర్య సమాజ్ "వర్మ" అనే బిరుదు ప్రదానం చేశారు. ఆనాటి నుండి బాగయ్య భాగ్యరెడ్డిగా మారి, మాదిరి భాగ్యరెడ్డి వర్మగా, ఎం.వి. భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధికెక్కాడు. 1913లో 'ఆర్య సమాజ్' ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 'వర్మ' అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందాడు. భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాల బాలికల విద్య కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాడు. భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసి, జగన్మిత్ర మండలి కార్యకలాపాలు మన్య సంఘం ద్వారా కొన సాగించాడు. మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి ప్రయత్నించింది. కొంతమంది ఉన్నత కులాల హిందువులు కూడా ఈ భజన మండళ్లను ప్రోత్సహించారు. మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి అందులో ఆంధ్రపత్రిక, దీనబంధు మొదలైన పత్రికలను అందుబాటులో ఉంచాయి. ప్రదానంగా దళిత మహిళను, ఆ తర్వాత వెనకబడిన తరగతులకు చెందిన యువతులను ప్రత్యేకంగా దేవునికి అంకితమిచ్చే కార్యక్రమాలు నైజాం రాజ్యం లోని తెలంగాణ, మరట్వాడా, కన్నడ ప్రాంతాల్లో పురోహితులనబడే జంగాలు నిర్వహించేవారు. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి భాగ్యరెడ్డి వర్మ దూరదృష్టితో కార్యాచరణ చేపట్టాడు. ఆయన కృషివల్ల నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు. 1917లో బెజవాడలో జరిగిన తొలి పంచమ మహా సభకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు. ఈ మహాసభలో ఆయన ప్రసంగానికి ప్రభావితులైన నిర్వాహకులు "ఆంధ్రదేశ తొలి ఆది ఆంధ్ర మహాసభ"గా పేరు మార్చారు. తర్వాత 1919లో బందరులో, 1921లో ఏలూరు, భీమవరం, 1925లో అనంతపూర్, 1933లో నాగపూర్, 1938లో కాకినాడ తదితర చోట్ల జరిగిన ఆది ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించాడు. 1917లో విజయవాడలో ఆంధ్ర పంచమ మహాజన సభలో, భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచము లనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్ట మొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు దాదాపు ప్రతి ఏటా జరిగాయి. అంటరాని వారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు. ఈ ఆది ఆంధ్ర మహాజన సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, ధేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా పేర్కొన్నది. 1933 కల్లా ఆది – హిందూ సోషల్ సర్వీసు లీగు ఆధ్వర్యంలో 26 పాఠశాలలు ప్రారంభ మయ్యాయి. వీటిలో దాదాపు 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు. భాగ్యరెడ్డి వర్మకు హిందూమతంపై విశ్వాసం లేక మొదట్లో ఆర్య సమాజం, బ్రహ్మసమాజం బోధనలను పాటించేవాడు. తర్వాత బౌద్ధం పట్ల ఆకర్షితు డయ్యాడు. గౌతమ బుద్ధుడు ప్రవచించిన సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మొదలైన అంశాల పట్ల ఆకర్షితుడయ్యాడు. 1913 నుండి ప్రతి వైశాఖ పూర్ణిమ రోజున బుద్ధ జయంతిని జరుపు కొనే వాడు. తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు. 1917 డిసెంబర్ 15వ తేదీన కలకత్తాలో మహాత్మా గాంధీ పాల్గొన్న "అఖిల భారత హిందూ సంస్కరణ మహాసభ"లో భాగ్యరెడ్డి వర్మ కూడా పాల్గొని, అనర్గళంగా, అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా చేసిన ప్రసంగం గాంధీజీని సైతం ఆకర్షించింది. మరునాట కలకత్తాలో మహాత్మా గాంధీ అధ్యక్షతన మరో సమావేశంలో పాల్గొనడానికి భాగ్య రెడ్డిని ఆహ్వానించి, వేదిక మీదకు తీసుకు రావడానికి తన ప్రైవేట్ కార్యదర్శిని పంపి, భాగ్యరెడ్డిని, గాంధీజీ తన ప్రక్కన కూర్చో బెట్టు కోవడాన్ని బట్టి ఆయన పట్ల గాంధీకి ఎంత గౌరవమో స్పష్ట మౌతున్నది. భాగ్యరెడ్డి వర్మ దళితుల నుద్దేశించి...'దళితులే ఈ దేశపు మూల వాసులు. అవిద్య, అజ్ఞానం వల్ల మాత్రమే దళితులు వెనకబడి ఉన్నారు" అని ఆయన బోధించే వారట. దక్కన్‌లో భాగ్యరెడ్డి వర్మ నిర్మించిన ఆదిజన ఉద్యమం దేశవ్యాపితంగా నడిచిన ఆదిజన మూలవాసీ ఉద్యమానికి అనుసంధాన కర్తగా పనిచేసింది. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్య నగర్ అనే పత్రికలో సాహిత్యంలో తొలిసారిగా తాను రాసిన నవల వెట్టి మాదిగ సాహిత్యాన్ని తానే తొలిసారి ప్రచురించాడు. అస్పృశ్యతా నివారణకు భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషికి, గుర్తింపుగా హైదరాబాద్‌లోని ఇసామియా బజార్ ప్రధాన రోడ్‌కు 'భాగ్యరెడ్డి వర్మ మార్గ్' అని నగర పాలక సంస్థ దేశ స్వాతంత్ర్యాని కంటే ముందే నామకరణం చేయడం విశేషం. భాగ్య రెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో హైదరా బాదులో మరణించాడు.

# మతఛాందసానికి బలైన సహజ మేధావి

అభూత కల్పనలకు అలవాటుపడ్డ జనం వాస్తవాల్ని వాస్తవాలుగా స్వీకరించరు. సహజత్వాన్ని సహజత్వంగా అంగీకరించరు. అందులో కూడా వారికేవో అనుమానాలు, భయాలు తలెత్తుతూ ఉంటాయి. మంత్రాలేస్తారనో, చేతబడి చేస్తారనో కొందరిని కొట్టి చంపడం అప్పుడప్పుడు చూస్తుంటాం. మంత్రాలకు చింతకాయలు రాలవని తెలిసి కూడా మంత్ర కళలున్నాయంటే జనం భయపడుతున్నారు. ఈ పరిస్థితి మారాలి. ఇది ఇప్పటి పరిస్థితే కాదు, వందల యేళ్ల నుండి ఈ ధోరణి సమాజంలో ఉంది. ఉదాహరణకు ఖగోళ సిద్ధాంత కర్త, గణిత శాస్త్రజ్ఞుడు అయిన గియార్డనో బ్రూనో (1548 1600) విషయం చూద్దాం. ఆయన బుద్ధికుశ లతని, మేధాశక్తిని మతఛాందసవాదులు భరించలేకపో యారు. ఆయనలో సైతాను ప్రవేశించిందని రక్తం చిమ్మకుండా సజీవంగా నిప్పంటించి కాల్చారు. బ్రూనో తండ్రి జియోవన్ని బ్రూనో ఒక సైనికుడు. ఆయన తన కొడుకును విద్యా భ్యాసంకోసం నాప్లస్‌కు పంపాడు. అక్కడ ఆగస్టియన్ మొనస్ట్రీ (సన్యాసుల ఆశ్రమం)లో ఉంటూ బ్రూనో ప్రైవేటుగా విద్యనభ్యసించేవాడు. అక్కడికి దగ్గరలో ఉన్న స్టేడియంలో అప్పుడప్పుడు సాగే ఉపన్యాస కార్యక్రమాలకు వెళు తుండేవాడు. మొనస్ట్రీలో ఈయనకు గియార్డనో క్రిస్‌పో అనే ట్యూటర్ మెటాఫిజిక్స్ బోధిస్తుండేవాడు. ఆ ట్యూటర్ ప్రభావంలో బ్రూనో ఎంతగా పడిపోయాడంటే, తన పేరులోని 'ఫిలిప్పో'ను వదిలేసి 'గియార్డనో' పేరు తగిలించుకున్నాడు. అక్కడ పదిహేడో యేట మొనస్ట్రీలో డొమినికన్ ఆర్డర్‌లో ప్రవేశించాడు. అంటే ప్రభు విశ్వాసకుల్లో ఒకడిగా గుర్తింపు వచ్చిందన్నమాట! శిక్షణ పూర్తి చేసుకుని 1572 నాటికి అంటే తన ఇరవై నాలుగవ యేట మత బోధకుడి (ప్రీస్ట్)గా అయ్యాడు. అప్పటికే అతని అమోఘమైన జ్ఞాపకశక్తి, గణితం మీద పట్టు అందరూ గుర్తించసాగారు. ఓసారి రోమ్ నగరానికి వెళ్లి ఏదో పోప్ పయస్, అలాగే కార్డినల్ రిబిబాల ముందు తన ప్రజ్ఞాపాటవాల్ని ప్రదర్శించి వచ్చాడు. "ఆన్ ద ఆర్క్ ఆఫ్ నోహ్" అనే తన సూత్రీకరణల్ని మత పెద్దలు అంగీకరించారని చెప్పుకున్నాడు. 1576 1592 మధ్య కాలంలో పుస్తకాలు రాస్తూ, కొంత కాలం ఉపన్యాసకుడిగా పని చేస్తూ, దేశ విదేశాల్లో విస్తృతంగా పర్యటించాడు. బ్రూనో ఖగోళ సిద్ధాంత కర్త మాత్రమే కాక, కవి, తత్వవేత్త కూడా కాబట్టి అనేకానేక, విభిన్నమైన రచనలు చేశాడు. వెన్నిస్‌లో ఉన్నప్పుడు 'కాలపు చిహ్నాలు' ప్రచురించాడు. యూనివర్సిటీ ఆఫ్ జెనీవాలో కొంత కాలం, ఫ్రాన్స్‌లోని పారిస్‌లో కొంత కాలం గడిపాడు. ఫ్రాన్స్ లయాన్‌లో ఉన్నప్పుడు డాక్టరేట్ తీసుకున్నాడు. ఆయన ఉపన్యాసాలకు ఆకర్షితులైన విద్యార్థులు ఆయనే తమకు అధ్యాపకుడిగా కావాలన్నారు. పారిస్‌లో ఓ ముప్పయి ఉపన్యాసాలిచ్చాడు. వాటి వల్ల గొప్ప కీర్తి గడించాడు. ఆయన ఉపన్యాసాలన్నీ క్రైస్తవానికి వ్యతిరేకంగా ఉండడం వల్ల, ఆయన వృత్తి రీత్యా మత బోధకుడన్న విషయం మరుగునపడింది. బ్రూనో పేరు ప్రఖ్యాతుల గూర్చి తెలుసుకున్న రాజు మూడవ హెన్రీ ఒకసారి బ్రూనోను పిలిపించుకుని "నీ తెలివితేటలు సహజమైనవా లేక ఏవైనా మంత్రకళల వల్ల అబ్బినవా?" అని ప్రశ్నించాడు. అందుకు బ్రూనో "తనకు మంత్ర కళలేవీ తెలియవని, తనది సహజమైన మేధస్సేనని" విన్నవించుకున్నాడు. అంతేకాదు, "ఆలోచన ఛాయలు" (1582) పేరుతో పుస్తకం రాసి ఆయనకు అంకితమిచ్చాడు. రాజు మూడవ హెన్రీ సంతోషించి వెంటనే ఉపన్యాసకుడిగా నియమించి, మంచి జీతం ఏర్పాటు చేశాడు. వైజ్ఞానికుడు, తత్వవేత్త, కవి అయిన బ్రూనో ఉపన్యాసకుడిగానే కాదు, రచయితగా కూడా ప్రసిద్ధుడయ్యాడు. ఆ కాలంలోనే 'జ్ఞాపక కళ' (1582), 'వృత్త గీతం' (1582) వంటి సాహిత్య గ్రంథాలు ప్రకటించాడు. ముఖ్యంగా అవి అనుభవాలకు, జ్ఞాపకాలకు సంబంధించినవి. అదే సంవత్సరం ప్రకటించిన 'దివిటీ ధారుడు' హాస్యరస ప్రధానమైన తాత్విక గ్రంథం. ఆ మరుసటి సంవత్సరం రాజు మూడవ హెన్రీ సిఫారసుతో బ్రూనో ఇంగ్లాండు చేరాడు. అక్కడ కవులు ఫిలిఫ్ సిడ్నీ, జాన్. డి వంటి వారి స్నేహం లభించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఉపన్యసించే అవకాశమూ లభించింది. అక్కడ ఒక సంవత్సర కాలంలోనే నాలుగు పుస్తకాలు ప్రచురించ గలిగాడు. అంటే ఆయన మేధో సంపద, రచనా కౌశలంఎంత గొప్పదో బేరీజు వేసుకోవచ్చు. "ఇటాలిన్ డైలాగ్స్" "కారణం: సూత్రీకరణల ఐక్యత" "అనంత విశ్వం: ప్రపంచాలు" వంటివన్నీ వెంట వెంట ప్రచురించాడు. అయితే "ద ఏష్ వెన్స్ డే సప్పర్ మాత్రం చాలా వివాదాస్పదమైంది. విషయం కుండబద్దలు కొట్టినట్టు చెప్పడం వల్ల కొందరు మిత్రులే నొచ్చుకుని ఆయనకు దూరమయ్యారు. క్యాథలిక్ కుట్రదారుల కుట్రల్ని క్వీన్ ఎలిజబెత్ సెక్రటరీకి 'హెన్రీ షాగెట్' అనే మారుపేరుతో చేరవేస్తుండేవాడు. అక్టోబర్ 1585 లో లండన్‌లోని ఫ్రెంచ్ రాయబారి కార్యాలయంపై కొందరు దాడి చేశారు. అందులోనే ఉన్న బ్రూనో, ఇక అక్కడ ఉండడం క్షేమకరం కాదని, ఉద్రిక్తమైన రాజకీయ పరిణామాల వల్ల పారిస్‌కు వెళ్లిపోయాడు. తర్వాత జర్మనీకి చేరుకున్నాడు. జర్మనీలో అనుకున్నంతగా మంచి బోధనావకాశాలు రాలేదు గాని, విట్టెన్‌బర్గ్‌లో చిన్న అవకాశం లభించింది. అక్కడ రెండేళ్లు అరిస్టాటిల్ కృషి గురించి బోధించాడు. ప్రాగ్‌లోనూ, ఫ్రాంక్ ఫర్ట్‌లోనూ గడిపాడు. ఆ కాలంలో లాటిన్ పుస్తకాలు వెలువరించాడు. అయితే బ్రూనో నేరుగా లాటిన్‌లో రాయలేదు. ఆయన చెపుతుండగా బిసిలర్ అనే అతను లాటిన్‌లోకి అనువదిస్తూ రాసేవాడు. అలా బ్రూనో ఏ దేశంలోనూ ఉండిపోతే బావుండేది. తిరిగి మళ్లీ ఇటలీకి వెళ్లడం పెద్ద పొరపాటు అయిపోయింది. మతం మత్తులో జోగుతున్న అక్కడ వారికి బ్రూనో అభిప్రాయాలు నచ్చేవి కావు. పాడువాలో కొన్ని నెలల బోధన తర్వాత, వెన్నిస్‌లో హౌస్ ట్యూటర్‌గా చేరాడు. అక్కడ దాని నిర్వాహకుడు బ్రూనో దైవ వ్యతిరేకి అని గ్రహించి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దైవదూషణ కారణం కింది వారు 22 మే 1592న బ్రూనోను అరెస్టు చేసి, రోమ్‌కు పంపారు. అప్పటి నుండి రోమ్‌లో మత న్యాయస్థాన అధికారుల ఆగడాలు ప్రారంభమయ్యాయి. సహజమైన మేధాశక్తి మంత్ర కళల వల్ల వచ్చిందని అనుమానపడడం.. ఆయన చెప్పే వైజ్ఞానిక అంశాల గూర్చి ఆలోచించకుండా, ఆయనలో సైతాను ప్రవేశించిందని ఆ సైతానే క్రైస్తవ మతానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ వుందని.. భావించడం ఎంతో విచారించవల్సిన విషయం! ఆ విధంగా ఆయనను సజీవంగా దహనం చేయడం మత కిరాతకుల దారుణ చర్య! వైజ్ఞానిక మేధస్సు ముందు మతం తలదించుకోవాల్సిన పరిస్థితి. వందల యేళ్లు గడిచినా ఇప్పటికీ మతాలు అదే మూర?త్వంతో వ్యవహరిస్తున్నాయి. పునరుద్ధరణ ప్రసక్తే లేదు. బ్రూనో వ్యక్తిత్వ ప్రభావం, ఆయన వైజ్ఞానిక సిద్ధాంతాల ప్రభావం కవులు, రచయితలు, కళాకారులపై విపరీతంగా పడింది. ఆయన సమకాలికులు, ఆయన తర్వాతి తరం వారూ ఆయన త్యాగాన్ని, గొప్పదనాన్ని అక్షరబద్ధం చేస్తూ వచ్చారు. బ్రూనో సజీవ దహనాన్ని నిరసిస్తూ 'స్విన్ బర్న్, క్రిస్‌లా మిలోజ్, మాక్ హ్యాగ్ మొదలైన కవులంతా గాఢమైన కవిత్వం రాసి ప్రపంచ పాఠకులకు అందించారు. జేమ్స్ జాయ్, బెర్టెల్ట్ బ్రెష్టబీ ఎస్.జె. పారిసబీ మెర్రిస్ వెస్ట్ మొదలైన వారి రచనల్లో బ్రూనో స్ఫూర్తి కనిపిస్తుంది. "కాస్ మోస్, ఎ స్పేస్ టైం ఒడిస్సీ" (2014) అనే టెలివిజన్ సీరియల్‌లో బ్రూనో పాత్ర చిత్రితమై ఉంది. అలాగే సినిమాలు కూడా వచ్చాయి. బ్రూనో ప్రతిపాదించిన ఖగోళ సిద్ధాంతాలు వృథా కాలేదు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణి



**- సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..**

**- తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు.**

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్ మండల కేంద్రంలో గల కేశవ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు ఫిబ్రవరి 17 ను పురస్కరించుకుని సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనాల వెంకట స్వామి ఆధ్వర్యంలో మండలంలోని 9 గ్రామ పంచాయతీల పరిధిలోని 17 మంది నిరుపేద మహిళలకు 25 కేజీ ల బియ్యం బస్తాతో పాటు 17 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబాలకు ? 48,450 ల విలువ గల సరుకులు పంపిణి చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బోనాల వెంకట స్వామి మాట్లాడారు. మహనీయులైన మహాత్మా గాంధీ, అంబేద్కర్ ల పుట్టినరోజులు ఎలా గుర్తు పెట్టుకుంటామో.. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజును గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక పై కూడ ప్రతి సంవత్సరం కేసీఆర్ పుట్టినరోజున ఒక కొత్త కార్యక్రమంతో సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడుతామని వెల్లడించారు. అంతకు ముందు నిరుపేద మహిళలు, సుందరం ఫౌండేషన్ సభ్యుల సమక్షంలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, దండే తిరుపతి, గుంజపడుగు నవీన్, కుక్క వర ప్రసాద్, చెన్నోజు చంద్రశేఖర్, దేవునూరి చంద్రమౌళి, కామ సంతోష్, కురుమిళ్ల ప్రశాంత్, జంగపల్లి లక్ష్మణ్ లతో పాటు నిరుపేద మహిళలు పాల్గొన్నారు.

# కేటీఆర్ రైతు మహా ధర్నా విజయవంతం చేయాలి

**మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఆమనగల్ పట్టణంలో కేటీఆర్ ఉదయం 10 గంటల వరకే చేరుకుని రోడ్డు షో లో పాల్గొంటారు.అని మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు , వివిధ మండలాలు ,మున్సిపల్ పట్టణాలు, వివిధ గ్రామాలు , తండాల నుండి వచ్చే పార్టీ నాయకులు ,కార్యకర్తలు, రైతులు, యువకులు, మహిళలు అందరూ ఆమనగల్ పట్టణానికి 10 గంటల కు చేరుకోవాలని ఆయన అన్నారు.సభా స్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం ,మాడుగుల రోడ్ కేటీఆర్ సభకు వచ్చే ప్రజలకు మాడుగుల రోడ్డు లోని భవాని గార్డెన్స్ నందు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

# పేదకుటుంబానికి గృహప్రవేశం





**చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** అమంగల్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదినం రోజున మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నిర్మించిన ఇంటిని నిరుపేదలకు అందించడం గొప్ప వరం అని మాజీ శాసనసభ సభ్యులు గువ్వల బాలరాజు కల్వకుర్తి నియోజకవర్గంలో ఉప్పల వెంకటేశ్ చేస్తున్న సేవలను వెలకట్టలేనివి మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్ అన్నారు.భగవంతుడు నాకు, మా కుటుంబానికి కల్వకుర్తి నియోజకవర్గం లోని పేద ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించడాని గొప్పగా భావిస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలంలోని కోనాపూర్ గ్రామంలోని బొడ్డుపల్లి జంగమ్మ అనే నిరుపేద కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో నిర్మించిన ఇంటిని కెసిఆర్ జన్మదినం సందర్భంగా గృహప్రవేశం చేయించి గువ్వల బాలరాజు మరియు జైపాల్ యాదవ్ చేతుల మీదుగా గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంలోని మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మండల ముఖ్య నాయకులు విదవిధ గ్రామాల ఎంపీపీలు వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్స్ వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యువ నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు బర్తే సందర్భంగా జాతీయ రహదారిపై టపాకాయలు కాల్చారు అనంతరం కస్తూర్బా బాలికల స్కూల్లో బర్తే సందర్భంగా చెట్ల మొక్కలు నాటారు ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తొలి ఉద్యమకారుడు తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్ రైతు సమన్వయ మండల మాజీ అధ్యక్షులు భాస్కర్ రావు సింగిల్ విండో డైరెక్టర్స్ శేఖర్ ముదిరాజ్ నాగుల్ నాయక్ మాజీ ఎంపీటీసీ నిరంజన్, గుత్తి వెంకటయ్య, మాజీ సర్పంచులు అంజి నాయక్ తిరుమలరావు బాల లక్ష్మయ్య సోమయ్య మాజీ ఉపసర్పంచ్ నరసింహా ముదిరాజ్ చంద్రమోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి యువ నాయకులు జంగిలి ఆనంద్ పోలే అశోక్ రమేష్ గౌడ్ పిల్లి దేవేందర్ జోగయ్య లాలయ్య భీమయ్య గౌడ్ గండికోట రాజు జంగిలి ప్రసాద్ రవి ప్రవీణ్ కళాకారుడు వెంకటేష్ ఎమ్మెస్ గౌడ్ చంద్రమౌళి బాలకృష్ణ కొండల్ శేఖర్ హనుమంతు నాయక్ రాజు నాయక్ ఈదులపల్లి శ్రీనివాసులు పిల్లి శ్రీను ముదిరాజ్ వెంకటేష్ శ్రీనివాస్ రెడ్డి సక్రు నాయక్ గోరటి దశరథ్ నాయకులు శ్రీనివాసులు నరసింహా సత్యం జగన్ మహేష్ శివరాజ్ శ్రీరాములు దేవదాస్ యాదయ్య అనిల్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట వేడుకలు

**స్వామివారి దీవెనలతో ప్రజలు చల్లగా ఉండాలి, ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ గజ స్తంభం మహోత్సవం ఘనంగా జరిగింది. వేదపండితులు మూడు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రాణప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హెూమాలు, పూజలు చేసి స్వామివారిని తమ కోరికలు కోరారు. శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట గజ స్తంభం వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వేద పండితులు సాంప్ర దాయకంగా స్వాగతం పలిచారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి స్వామివారి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో, సేవా దృక్పథంతో కలిసి ఉండాలని స్వామి వారి ఆశీస్సులు గ్రామ ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ ప్రజలు భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా ఐక్యత మహిళా జాబ్ మేళ

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్**

**టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులు ఆద్వర్యంలో మహిళా జాబ్ మేళా, పెద్దఎత్తున పాల్గొన్న కల్వకుర్తి పట్టణ ప్రాంత మహిళలు త్వరలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో మహిళా జాబ్ మేళ ద్వారా రిక్రూట్మెంట్ ,కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహిళా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతమైంది,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపనీ ప్రతినిధుల బృందం జాబ్ మేళలో పాల్గొన్న కల్వకుర్తి పట్టణ ప్రాంత మహిళల నుండి అప్లికేషన్స్ స్వీకరించడం జరిగింది,త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మహిళా జాబ్ మేళలు నిర్వహించి రిక్రూయిట్మెంట్ చేపట్టనున్నారు,ఈ సంధర్భంగా టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూముఖ్యంగా ఇంత మంచి అవవకాశన్ని కల్వకుర్తి నియోజకవర్గ మహిళలకు అందుబాటులోకి తెచ్చిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ.మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి,వారికి అన్ని ఆర్థిక భరోసాను అందించి,వారు అన్ని రంగాలలో ముందుండి మహిళా సాధికారత సాధించడానికి ఎప్పుడు కూడా తన వంతు కృషి చేస్తానని ఈ జాబ్ మేళకు విచ్చేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న మహిళామణులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.జాబ్ మేళాలో పాల్గొన్న మహిళామణులు మాట్లాడుతూ మహిళల కోసం ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టి,మహిళల ఎదుగుదలకు గొప్ప సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి,ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లోనియోజకవర్గ మహిళలు,ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులు బృందంలో పాటుటాస్క్ సిబ్బంది, మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చే వినతులను పరిష్కరించే బాధ్యత అధికారులదే



**జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో యాదయ్య తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ప్రత్యేక అధికారులు వసతి గృహాలను పర్యవేక్షించాలిమండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అక్కడ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అవసరాలు ఏమేమి ఉన్నాయి అనే విషయాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో ఉపాధి హామీ సిబ్బందికి పని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- కేసీఆర్‌తోనే తెలంగాణాకు దేశ చిత్రపటంలో అగ్రస్థానం**

**- తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటాండ్లు**

**- కేసీఆర్ కన్న కలలను సాకారం చేయాల్సింది మనమే**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**అగ్నిధార న్యూస్ మంథని :** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బారత దేశ చిత్రపటంలో అగ్రస్థానంలో నిలిపిన గొప్ప నాయకులు కేసీఆర్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంథని పట్టణంలోని ముక్తి ఆశ్రమ ఆవరణలో మొక్కలునాటిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆనాడు కేసీఆర్ ఉద్యమంతోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, అలాంటి స్వరాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించారని అన్నారు. ఈనాడు తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండటానికి కేసీఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రమే అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. అయితే బంగారు తెలంగాణాగా తీర్చిదిద్దాలనే కేసీఆర్ కలలు మధ్యలోనే ఆగిపోయాయని, ఈ క్రమంలో ప్రజలు సైతం శోక సముద్రంలో మునిగిపోయారని ఆయన వాపోయారు. కేసీఆర్ పాలన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. అలాంటి మహ నాయకుడు ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని, ఆయన స్థాపించిన పార్టీలో పనిచేయడం అదృష్టంగా బావించాలన్నారు. అలాగే కేసీఆర్ కన్న కలలను సాకారం చేయాల్సిన బాధ్యత కూడా మనపైనే ఉందని, మళ్లీ కేసీఆర్ పాలన వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలన వచ్చే వరకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మంథని నియోజకవర్గ ప్రజలపక్షాన కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా పాలనలో అర్హులైన వారికి మరో అవకాశం




**అగ్ని ధార న్యూస్. మందమరి మండలం ఫిబ్రవరి 17.:** మంచిర్యాల జిల్లా, మందమర్రి మండలంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా.. అర్హులైన ప్రజలందరికీ మరో అవకాశాన్ని ఇస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తుంగ పిండి రాజా లింగు మందమర్రి పట్టణంలోని, ప్రజలందరూ.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం కులగణన సర్వేను నవంబర్ 06, 2024. నుండి, నవంబర్ 30, 2024 వరకు నిర్వహించి, ప్రతి ఇంటి నుండి ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ లాంటి విషయాలను ఎన్యుమరేటర్ ల ద్వారా 8 పేజీల సమాచారాన్ని సేకరించడం జరిగిందని, ఇంకా ఎవరైనా అనివార్య కారణాలవల వల్ల అందుబాటులో లేకుండా ఉన్నవారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా పాలన గడువు తేదీ: 16,02,2025. నుండి,28, 02,2025 వరకు, స్థానిక మునిసిపల్ ఆఫీసులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రంలో.. ఉదయం 10: 30 గంటల నుండి, సాయంత్రం 5:00 గంటల వరకు, మున్సిపాలిటీ సిబ్బంది యొక్క పని వేళలలో మాత్రమే, అందించాలని తెలిపారు.

# వృద్ధ దంపతులకు ఆర్థిక సహాయం చేసిన కాసిపేట వన్ సింగరేణి కార్మికులు

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 17 :** మంచిర్యాల జిల్లా, రామకృష్ణాపూర్ పట్టణం లోని, వృద్ధ దంపతుల సమస్యని వెలుగులోకి తెచ్చిన మందమర్రి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు దాసరి శ్రావణ్ కుమార్, నాలుగు రోజుల క్రితం శ్రావణ్ కుమార్, తన వద్ద ఉన్న కొంత డబ్బుతో దాతల సహకారంతో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, చేతుల మీదుగా.. ఆర్థిక సహాయం చేసిన విషయం మీడియా, పత్రికా మాధ్యమాల ద్వారా, అందరికీ తెలిసిన విషయమే. వృద్ధ దంపతుల పే దరిక సమస్యను తెలుసుకున్న,కాసిపేట వన్ సింగరేణి కార్మికులు చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..మూడు వేల రూపాయల నిత్యవసర వస్తువులు, 25 కిలోల బియ్యం, మృదురాలికి ఒక చీర పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. సేవా సమితి అధ్యక్షులు ఆడెపు రవీందర్, కార్యదర్శి అంకం రాయమల్లు, ప్రచార కార్యదర్శి ముఖ్య ప్రవీణ్, షకీల్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. వృద్ధ దంపతులకు ఆర్థిక సహాయం చేయాలనుకున్న దాతలు ఎవరైనా ఉంటే, సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 90592 91958.

# అర్హులైన దివ్యాంగుల కొరకు, బెల్లంపల్లి సింగరేణి కళాభవన్ లో.. 19 వ తేదీన,క్యాంపు

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 17.:** మంచిర్యాల జిల్లాలోని, మందమర్రి మున్సిపాలిటీ కి చెందిన అర్హులైన దివ్యాంగులకు కింద తెలిపిన ఉపకరణాలు మరియు సహాయక పరికరాల గుర్తింపు కొరకు, బెల్లంపల్లి లో గల సింగరేణి కళాభవన్ లో ఈనెల 19వ తేదీన క్యాంపు నిర్వహించబడును. శారీరక దివ్యాంగులకు, బ్యాటరీ ఆపరేటర్ ట్రైసైకిల్, చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్స్. మూడు చక్రాల సైకిల్లు, చెవిటి, మూగ దివ్యాంగులకు,చెవి వెనుక ధరించి వినికిడి యంత్రాలు, అంద దివ్యాంగులకు , స్మార్ట్ కేన్, అందుల చేతి కర్ర, అంద విద్యార్థులకు స్మార్ట్ ఫోన్స్, మానసిక దివ్యాంగులకు. ఎం ఎస్ ఐ ఈ డి కిట్ లేదా, ఎం ఆర్ కిట్ ఇవ్వబడును. బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందటానికి 80% శారీరక వికలాంగత్వం( చేతులు బాగుండి కాళ్ల వికలాంగత్వం కలిగి ఉన్న దివ్యంగులకు మాత్రమే), మిగిలినవి 40 శాతం, శారీరక అంగవైకల్యం కలిగిన వారికి,ఉపకరణాలు మరియు సహాయ ఉపకరణాలు పొందుటకు అర్హులు. క్యాంపుకు వచ్చినప్పుడు సదరం సర్టిఫికెట్. సదరన్ సర్టిఫికెట్ లేనిచో ఫిజీషియన్ ధ్రువీకరించిన ధ్రువ పత్రము, యు డి ఐ డి కార్డు, రేషన్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, తదితర ధ్రువీకరణ పత్రాలతో హాజరువై అర్హులైన దివ్యాంగులందరూ, ఈ యొక్క క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది.

# సింగరేణి ఉన్నతికి అహర్నిశలు కృషి చేసే వారికే, కంపెనీలో చోటు..

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 17.:**సింగరేణి సి.ఎం.డి ఎన్. బలరాంసింగరేణి ఉన్నతి కి అహర్నిశలు కృషి చేసే వాళ్లకే కంపెనీలో చోటు.ప్రతీ విభాగం అధిపతి రానున్న పదేళ్ల కోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి.లక్ష్యాల సాధన లో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి.క్షేత్ర స్థాయి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి.ఏరియా జీఎంలు, ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏజెంట్లతో ముఖాముఖి సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ.సింగరేణి భవన్, ఫిబ్రవరి 17, సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని, ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని, అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని, సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు. సింగరేణి వ్యాప్తంగా.. ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో సోమవారం ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి, నిర్దేశించిన లక్ష్యాలు.. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని, రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ.. జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ... ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన, తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదం డవచ్చన్నారు.ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ, సంస్థ ను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ..రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ..బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా? లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు.సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు ( పీ అండ్ పీ), అడ్వైజర్(ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్ డీ ఎం. సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# 8వ కాలనీలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని ఎనిమిదవ కాలనీ బి ఆర్ ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది సందర్భాన్ని పురస్కరించుకొని వక్తలు మాట్లాడుతూ... తెలంగాణ జాతిపిత కెసిఆర్ ని పొగడడం జరిగింది కేసీఆర్ తెలంగాణ జాతికి జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ ప్రజల దృష్టికి తీసుకెళ్లి తెలంగాణ జాతిని జాగృతపరిచి తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసి ప్రాణాలకు తెగించి తెలంగాణ వచ్చుడు కెసిఆర్ చచ్చుడో అనే నినాదం తో ఉద్యమాన్ని ఉదృతపరిచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టిన ఘనత కేసీఆర్ కి దక్కుతుంది అని అన్నారు. సాధించిన తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికై పిల్లలకు యువకులకు విద్యార్థులకు కార్మికులకు కర్షకులకు వికలాంగులకు మహిళలకు ఈ విధంగా అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ రిది అని అన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నో అబద్ధాలు చెప్పి అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను అయోమయపరచి అధికారంలోకి రావడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాక తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకతతో అసహనంతో ఉన్నారని అన్నారు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ని ఎన్నుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ జాతిపిత కెసిఆర్ పక్షాన తెలంగాణ ప్రజలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కెసిఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కెసిఆర్ ఆరోగ్యం గా ఉండాలని తెలంగాణ ప్రజలంతా కోరుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో 16 డివిజన్ మాజీ కార్పొరేటర్ మండల కిషన్ రెడ్డి, రామచందర్, బాలరాజు, గోపాలరావు, కటకం సతీష్, సంపత్ ,శ్రీనివాస్ గౌడ్, తమ్మనైన కుమార్ ,ఎండి పాషా, స్వరూప, రోజా రాణి, సుజాత ,చెన్నూరి మధు, కొత్వాల సురేష్ శంకర్ నాయక్ ఠాగూర్ చంద్రమౌళి అనిల్ మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**అగ్ని ధార న్యూస్ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కుంపు,కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 16వ తేదీ ఆదివారం సిరిసిల్లలో జరిగిన ఫస్ట్ రాష్ట్రస్థాయి కుంపు, కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జి రిషి వర్ధన్,జి హర్షవర్ధన్ కట, స్వారీ విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.

# కులగణన నమోదుకుఅవకాశం

## మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ నియాజ్




**అగ్ని ధార న్యూస్ సుల్తానాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన నమోదు కు మరోసారి ఈ నెల 28 వరకు ప్రభుత్వం అవకాశం కల్పి0చిదని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తు ఫారాలు అందజేయవచ్చునని గతంలో నమోదు చేసుకొని వారు వివిధ కారణాల చేత అందుబాటులో లేనివారు తిరిగి నమోదు చేసుకునేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేశామని మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు స్వీకరించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

# మొక్కలను బ్రతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది

## రోడ్డు ఇరువైపులా మొక్కలకు నీళ్లు పట్టాలి

## ఎంపీడీవో సద్గుణపెద్దమందడి:



**అగ్ని ధార న్యూస్ పెద్ద మందడి వనపర్తి జిల్లా :** పెద్దమందడి మండలంలోని వివిధ గ్రామాల రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలకు నీళ్లు పట్టించుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో సద్గుణ సూచించారు వేసవి కాలం ఉన్నందువలన ప్రతి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నర్సరీలో హరిత హారంలో నాటిన మొక్కల కు నీరు పట్టాలని ఆమె అన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో సద్గుణ మాట్లాడుతూ మొక్కలను నీరు పోసి బతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది ఉందని అన్నారు మొక్కలు పెరిగి పెద్ద వృక్షాలు అయితాయని తర్వాత మంచి వాతావరణం ఉంటుందని వీటివల్ల వర్షాలు పడుతారని ఆమె అన్నారు. ఈ సంవత్సరం కూడా మండలంలోని 1 లక్ష 20 వేలు మొక్కలు నాటడానికి నర్సరీలో ప్లాంట్ సిద్ధం చేస్తున్నామన్నారు ప్రతి గ్రామపంచాయతీ నర్సరీలో 5 వేల నుండి 10 వేల వరకు మొక్కలు పెంచడానికి అన్ని ఏర్పాట్లు నిర్వహించాలన్నారు.

# కె.సి.ఆర్ కి తెలంగాణకు పేగుబంధం



## రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధియే కె.సి.ఆర్ ధ్యేయం

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** కెసిఆర్ కు తెలంగాణతో పేగు బంధం ఉందని, తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధి కేసీఆర్ ధ్యేయమని కెసిఆర్ జన్మదిన సందర్భంగా వనపర్తి మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం తన వ్యవసాయ క్షేత్రంలో అన్నారు.వృక్షార్చనతోకె.సి.ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సింగిరెడ్డి.వాసంతిరెడ్డి వారివ్యవసాయ క్షేత్రంలో కె.సి.ఆర్ 71వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణను పాడిపంటలతో ఆకుపచ్చ తెలంగాణ చేసిన కె.సి.ఆర్ కృషికి గుర్తింపుగా కార్మికులతో కలసి మొక్కలు నాటి వృక్షార్చన చేపట్టి తమ ఆప్యాయత చాటుకున్నారు. ఈ సందర్భంగామాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ14ఏండ్ల సుదీర్ఘ పోరాటం రాష్ట్ర సాధన,రాష్ట్ర అభివృద్ధి ఒక్క కె.సి.ఆర్ కే సాధ్యమని అన్నారు.ప్రజలు కె.సి.ఆర్ మళ్ళీ రావాలని కోరుకుంటున్నారు అనిఅయన అన్నారు.

# ఉప్పట్లలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు




**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలం ఉప్పట్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను గ్రామ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ముఖ్య అథితిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మినీ వాటర్ ఫ్రిజ్‌ను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేతుల మీదుగా అందజేశారు. వేసవికాలంలో విద్యార్థుల దాహర్తి తీర్చేలా మినరల్ కూల్ వాటర్ అందించేలా ఫ్రిజ్‌ను అందించాలనే ఆలోచన అభినందనీయమని స్థానిక నాయకులను కొనియాడారు. అనంతరం గ్రామంలో ప్రధాన కూడలిలో బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## 49 సార్లు రక్తదానం చేసిన పోతరవేని క్రాంతి కి సన్మానం

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి ఆధ్వర్యంలో రక్తదాన ప్రదాత దాదాపు 49 సార్లు రక్తాధానం 12 సార్లు ప్లేట్లెట్స్ అందించి గవర్నర్ ద్వారా సన్మానింపబడిన మంథని మున్సిపల్ బోయిన్ పేట్ కి చెందిన పోతరవేని క్రాంతికుమార్ ని సోమవారం పూలమాలతో ఘనంగా సన్మానిచడం జరిగినది. అనంతరం క్రాంతికుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ , కరీంనగర్ , పెద్దపల్లి , గోదావరిఖని నుండి రక్తం , ప్లేట్లెట్స్ అవసరం ఉండి ఎవరు మమ్మల్ని సంప్రదించిన అది ఏ గ్రూప్ అయినా కూడా వారికి అందించడం జరిగింది.ఇప్పటి వరకు 49 సార్లు రక్తం 12 సార్లు ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది. ఎలాంటి అపోహలు అనుమానాలు లేకుండా ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత రక్త దానం చేయడానికి ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండపాక సత్యప్రకాష్ , బోగోజు శ్రీనివాస్ , నారమల్ల కృష్ణ , సబ్బని సంతోష్ , చిదురాల మధుకర్ రెడ్డి , వేముల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టు దంపతులకు ఘనంగా నివాళు లర్పించిన మంథని బార్ అసోసియేషన్

## గట్టు వామనరావు - నాగమణి దంపతులు హత్యకు గురై నేటికి నాలుగు సంవత్సరాలు

**అగ్నిధార న్యూస్ మంథని :** న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు నాగమణి దారుణ హత్యకు గురై నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్నందున దోషులను శిక్షించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని మంథని బార్ అసోసియేషన్ అద్యక్షులు కెవిఎల్ఎన్ హరి బాబు ఆవేదన వక్తం చేశారు. మంథని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాద దంపతుల వర్దంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్బంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ... న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వం కారణంగా రోజు రోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడానికి చట్టం తీసుకురావలసిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ ఉపాద్యక్షులు కె. రాగోత్తమ్ రెడ్డి, కార్యదర్శి ముస్కుల సహేందర్ రెడ్డి న్యాయవాదులు సువర్ణ చంద్రశేఖర్,ఎస్. భాస్కర్ రెడ్డి, చంద్రుపట్ల రమణకుమార్ రెడ్డి, బొట్ల ఆంజనేయులు, శశి భూషణ్ కాచే, ఆర్ల నాగరాజు,దహగమ్ శ్రీనాథ్, బక్కతట్ల సతీష్, భాగ్యలక్ష్మి, రాచర్ల రాజేందర్,కె. వ్యాస్ కుమార్ పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మట్ట భరత్ గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :**తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర అలువేలు మంగా స్వామిని దర్శించుకున్న వెల్దండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ, వెల్దండ మండల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామి వేడుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మట్ట సతీష్ గౌడ్, కొమ్మగోని శరత్ గౌడ్ మిత్తూరులు మనేమోని జీవన్ కుమార్ .

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నాలుగు దరఖాస్తులు

మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి ఆదరణ తగ్గింది. సోమవారం ఇన్చార్జి తహసిల్దార్ పురుషోత్తం, ఎంపీడీఓ రాణెమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికకు కేవలం నాలుగు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. నాలుగు దరఖాస్తులు కూడా పట్టా భూములని రీ సర్వేలో ప్రభుత్వ భూమిగా నమోదయాయని, తిరిగి వాటిని తమ పేర్ల మీద ఆన్లైన్లో సవరించాలని దరఖాస్తులు వచ్చాయి. పిజిఆర్ఎస్ కు గతంలో మాదిరిగానే చాలామంది మండల స్థాయి అధికారులు గైహాజరయ్యారు. పలువురు అధికారులు ఉదయం 11:30 సమయంలో పిజిఆర్ఎస్కు హాజరవడం గమనార్హం.ఈ సందర్భంగా తహసిల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు హాజరుకాని అధికారుల నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అందజేస్తామని అలాగే పిజిఆర్ఎస్ కు వచ్చే ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ పురుషోత్తంఎంపీడీఓ రాణెమ్మ, మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్, ఈఓఆర్డి ఈశ్వర స్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనే నాయక్, ఏపీఓ రామన్న, ఎంఈఓ జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు విషరహిత కూరగాయలు తీసుకోవాలి

**సి.బెళగల్ :** సి.బెలగల్ మండలంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి కూరగాయలను, ఆకుకూరలు అమ్మకాలను కొనసాగిస్తారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని కొండాపురం, ముడుమాల, కంపాడు గ్రామాల పరిధిలోని రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులను ప్రతి సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు కూరగాయల అమ్మకాలు చేపడతారని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విషరహితమైన ఆకుకూరలు, కూరగాయలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్, విఆర్వో రఫీ, ప్రకృతి వ్యవసాయ రైతులు రమేష్, పరుశరాముడు, తరుణ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## రుణమాఫీ కాలేదని బ్యాంకు ఎదుట బైకును తగలబెట్టిన రైతు

**నాగర్ కర్నూల్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని బరోడా బ్యాంక్ ఎదుట బైకును రైతు తగలబెట్టాడు. రుణమాఫీ కాలేదని మనస్థాపానికి గురై బ్యాంకు ఎదుట తన బైకును గోలగుండం గ్రామానికి చెందిన చందు అనే రైతు తగులబెట్టాడు. పోలీసులు బాధితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## కెసిఆర్ అంటే ప్రజలకు ఓ భావోద్వేగం: హరీష్ రావు

**హైదరాబాద్ :** నాటి నుంచి నేటి వరకు తెలంగాణ ఉద్యమం కోసం నిరంతరం పాటు పడ్డ వ్యక్తి కెసిఆర్ అని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. కెసిఆర్ అంటే ప్రజలకు ఓ భావోద్వేగమని తెలిపారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఈ మధ్య రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 20-20 మ్యాచ్ ఆడుతున్నానని అంటున్నారని అయితే ఆయన 20-20 ఆడేది డబ్బు సంచుల కోసమని చెప్పారు. కానీ, కెసిఆర్కు అన్నివచ్చు.. అవసరమైతే డిఫెన్స్ ఆడతారని లేదంటే సిక్స్ కూడా కొడతారని హరీష్ రావు స్పష్టం చేశారు.

## కొత్త రేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని అధికారులకు సిఏం రేవంత్ రెడ్డి అదేశం

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు రాష్ట్ర సర్కారు శుభవార్త అందించింది. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని సర్కారు అదేశించింది. ఈ మేరకు సోమవారం పౌరసరఫరాల శాఖ అధికారులుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లు పరిశీలించారు. ఎటువంటి ఆలస్యం లేకుండా కార్డులను జారీ చేయాలని తెలిపారు.అయితే ప్రస్తుతం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో కోడ్ అమలులో లేని జిల్లాల్లో కార్డుల పంపిణీ చేయాల్సిందిగా.. రేవంత్ స్పష్టం చేశారు. అయితే ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల కోసం లక్షల దరఖాస్తులు రాగా.. కార్డు ఉన్నవాళ్లు కూడా మళ్లీ కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా రేషన్ కార్డుల పంపిణి జరగాలని సిఎం ఆదేశించారు.

# పోలీసు,రెవెన్యూ, మైనింగ్, రవాణా శాఖాధికారులు నిరంతరం నిఘా ఉంచాలి

**కోరుట్ల :** నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపితే తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులకు ఆదేశించారు..సోమవారం రోజున కోరుట్ల మండలంలోని నాగులపేట, పైడిమడుగు,కథలాపూర్ మండలం సిరికొండ గ్రామాల్లోని ఇసుక రీచ్ వాగులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆర్డీవో జివాకర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో నిల్వ ఉన్న ఇసుక డంపులను కలెక్టర్ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో నిల్వ ఉన్న ఇసుక డంప్ వెంటనే సీజ్ చేయాలని తాహసిల్దార్ కు ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపితే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్, రవాణా అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు గుర్తిస్తే వెంటనే పోలీసులు బాధ్యులపై కేసులు నమోదు చేసి చర్య తీసుకోవాలన్నారు. సమన్వయంతో బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని,నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన



ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని , ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట, ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి :** రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని చిట్యాల, మొగుళ్లపల్లి, రేగొండ, భూపాలపల్లి, మహాముత్తరం, మహాదేవపూర్ మందాలల్లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. పటాకలు కాల్చుతూ జై బీఆర్ఎస్ , జై కేసీఆర్, అంటూ నినాదించారు. చిట్యాల మండల కేంద్రంలోని చిట్యాల సివిల్ దవఖానాలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడారు..రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తూరి రాజిరెడ్డి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు మండల యూత్ అధ్యక్షులు టౌటం నవీన్ మహిళా అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క శ్రీదేవి ఎరుకొండ రాజేందర్ మడికొండ రవీందర్ రావు



కత్రేవుల కుమార్ సాద మల్లయ్య నాగరాజు పాండ్రాల విరాస్వామి చిలుముల రమణ చారి దుదిపాల తిరుపతి రెడ్డి పెరుమడ్ల రవీందర్ ఏరుకొండ రఘు వెంకట్ నాయక్ పల్లే శశిధర్ రెడ్డి దామర రాజు రాకేష్ భానోత్ శ్రీనివాస్ నాయక్ పోషాల రాజు నరేష్ మొగిలి కట్టేకొల్ల పెద్ద రాజు సాదా రాజు కుస ప్రశాంత్ కట్కూరి రాజేందర్ అశోక్ ప్రశాంత్ పార్టీ నాయకులు మహిళా నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే చంద్రబాబు ఆశయం

**హంద్రీ నీవా ప్రాజెక్టుకు తొలి ఆద్యుడు అన్న ఎన్టీఆరే**

**కియా,హంద్రీ నీవా ప్రాజెక్టులు సత్యసాయి జిల్లాకు వరం**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**బుక్కపట్నం :** రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం జానకంపల్లి వద్ద రూ. 425 కోట్లతో హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం పనుల్లో బాగా వేగం పుంజుకున్నాయని గుర్తు చేశారు . ముఖ్యంగా కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు తీసుకురావడానికీ తొలి అధ్యుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు.అదేవిధంగా సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో అంతర్జాతీయ కియా కార్ల పరిశ్రమ రాకతో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా గొల్లపల్లి ప్రాజెక్టు నీళ్లు రావడం వల్లనే కియా లాంటి పరిశ్రమలు వచ్చాయన్నారు. కియా, హంద్రీ నీవా ప్రాజెక్టులు ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరమన్నారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ చేయడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం ఉండదని దీనివల్ల 1 టిఎంసి నీరు పొదుపు అవుతుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్లు నింపడానికి కాలువల ద్వారా నీరు పారిశు పక్కల ప్రాంతాల భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు దీనివల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలో వీటి వల్ల సుమారు 6లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. రాయలసీమ మరో కోస్తా ఆంధ్రగా మారి దీనివల్ల వ్యవసాయం పండ్ల తోటలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఇలాంటి మంచి పనులు చేపడుతున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా ప్రాజెక్టు టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మాస పుత్రిక అని అభివర్ణించారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడు అపర భగీరథుడు అని అన్నారు.హంద్రీ నీవా ప్రాజెక్టు రాకతో ఈరోజు అనంతపురం సత్యసాయి జిల్లాల్లో అంతర్జాతీయ పరిశ్రమలు వచ్చాయంటే హంద్రీ నీవా ప్రాజెక్టే కారణమన్నారు. అందుకు ప్రధాన ఆద్యుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితోనే సాధ్యమైందని అన్నారు. కర్నూలు జిల్లాలోని మాల్యాలనుంచి జీడిపల్లి రిజర్వాయర్కు కృష్ణా జిల్లాలు తీసుకొచ్చి అక్కడి నుంచి రెండో దశలో గొల్లపల్లి ,మారాలా చెర్లోపల్లి రిజర్వాయర్లను నింపితే ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరిగి ఇది మరో కోస్తా ఆంధ్రగా మారుతుందనన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని చెరువులకు సరిపడే నీళ్లు తీసుకురావాలి అంటే ఇలాంటి లైనింగ్ పనులు చేయడం వల్ల కొన్ని టీఎంసీలు నీరు పొదుపు అవుతుందని తెలిపారు. ఈ లైనింగ్ పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో బిఎస్సార్ కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. అదేవిధంగా ఈ నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువ వల్ల కొన్నిచోట్ల బ్రిడ్జిలు లేకపోవడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటికి బ్రిడ్జిలు సత్వరమే నిర్మించాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా కాలువ ద్వారా చెరువులకు నీళ్లు విడుదల చేసే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గానికి రెండు త్రాగినీటి ప్రాజెక్టులు తీసుకొచ్చి త్రాగునీటి సమస్య లేకుండా చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ ,బిఆర్ఎస్ డైరెక్టర్ పూర్ణ ప్రసాద్ ప్రతినిధులు వెంకట్రావు మంజునాథ్, స్థానిక ఆర్డిఓ సువర్ణ ,ఇరిగేషన్ ఎస్ ఈ స్వరూప్ , డి.ఎస్.పి విజయ్ కుమార్ ఇరిగేషన్ ఈఈ మురళి , టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సామకోటి ఆదినారాయణ , టిడిపి నాయకులు గంగాధర్ వెంకటనారాయణ రెడ్డి సుబ్బారెడ్డి బాలు , యశోద , లావణ్య ,మంజు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ**

జగిత్యాల : గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు




స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.




# మా రెమ్యునరేషన్‌తోనే ఈ బిల్డింగ్ నిర్మించాం

కోలీవుడ్ టాప్ హీరో సూర్య, కార్తీ కుటుంబ సభ్యులు అందరూ చెన్నైలోని ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి కుటుంబ ఆద్వర్యంలో నడుస్తున్న అగరం ఫౌండేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభోత్సవంలో సందడిగా కనిపించారు. ఈ కార్యక్రమంలో సూర్య తండ్రి నటుడు శివకుమార్, సోదరి బృందా, జ్యోతికతో పాటు వారి పిల్లలు అందరూ పాల్గొన్నారు. సుమారు ఏడాది తర్వాత ఈ కార్యక్రమం కోసం ముంబై నుండి చెన్నైకి జ్యోతిక పిల్లలతో పాటు వచ్చారు. అగరం ఫౌండేషన్ అనేది నటుడు సూర్య నేతృత్వంలోని ఎడ్యుకేషనల్ ఫౌండేషన్. గత 20 సంవత్సరాలుగా, అతని కుటుంబ సభ్యులు అట్టడుగు ఆర్థిక వర్గాల విద్యార్థులకు వారి కలలను సాధించడంలో సహాయం చేస్తున్నారు. చెన్నైలో ఫౌండేషన్ కొత్త కార్యాలయాన్ని ఇటీవల ప్రారంభించారు. తమిళంలో అగరం అంటే 'అ'కారం... అంటే తొలి అక్షరం అని సూర్య తెలిపారు. ఈ ఫౌండేషన్‌కు తెలుగువారు భారీ స్థాయిలో విరాళాలు అందించినట్లు గతంలో సూర్య ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే, బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించి తమ సొంత డబ్బుతో నిర్మించామన్నారు. సుమారు 20 ఏళ్ల పాటు కష్టానికి ప్రతిఫలం ఈ భవనం అంటూ ఆయన చెప్పుకొచ్చారు. పిల్లల విద్య కోసం తమ సంస్థకు వచ్చిన విరాళాల నుంచి ఒక్క రూపాయి కూడా బిల్డింగ్ నిర్మాణం కోసం ఉపయోగించలేదన్నారు. సినిమా నుంచి తమకు వచ్చిన రెమ్యునరేషన్‌లో కొంత మొత్తాన్ని దాచిపెట్టి నిర్మించామన్నారు. ప్రస్తుతం ఏడాదికి 700–800 మందికి మాత్రమే సహాయం చేయగలుగుతున్నామని ఆయన అన్నారు. భవిష్యత్‌లో ఈ సంఖ్యను పెంచేందుకే ఈ భవన నిర్మాణం చేశామని ఆయన తెలిపారు. సూర్య తండ్రి శివకుమార్ అతని కుటుంబ సభ్యులు చాలా అరుదుగా బహిరంగంగా కనిపిస్తారు. ఈ ఫోటోలలో ఆయన సతీమణి లక్ష్మితో పాటు వారి కుటుంబ సభ్యులు అందరూ ఉన్నారు. ప్రస్తుతం నెట్టింట వీడియోలతో పాటు ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి.

# షాహిద్‌తో ఉన్న ఈ చిన్నారి గుర్తుందా..?



సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ సినిమాలతో కంటే సోషల్ మీడియాతోనే ఎక్కుగా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. హీరోయిన్స్ ఫోటోలను నెటిజన్స్ సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తెగ షేర్ చేస్తూ ఉంటారు. సందర్భం ఏదైనా సరే ఆ హీరోల ఫోటోలు, లేదా హీరోయిన్స్ ఫోటోలు నెట్టింట దర్శనమిస్తూ ఉంటాయి. తాజా ఓ హీరోయిన్ చైల్డ్ హుడ్ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పై ఫొటోలో షాహిద్ కపూర్ తో ఉన్న నటి ఎవరో గుర్తుపట్టారా.? ఆమెకు తెలుగులో విపరీతమైన క్రేజ్ ఉంది. అంతే కాదు నార్త్ లోనూ ఈ భామను ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. 12 ఏళ్ల వయసులోనే స్టార్ హీరోయిన్ రేంజ్ ను అందుకుంది. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టరా.? పెద్ద కష్టమేమీ కాదు. పై ఫొటోలో స్కూల్ డ్రస్ లో క్యూట్ గా ఉన్న ఆ చిన్నది. ఇప్పుడు కుర్రాళ్లను కవ్విస్తున్న హాట్ బ్యూటీ. చేసింది తక్కువ సినిమాలే కానీ తన నటనతో మెప్పించింది. అలాగే విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు గ్లామర్ గేట్లు ఎత్తేసి.. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. ఆమె మరెవరో కాదు క్రేజీ భామ అవికా గోర్. చిన్నారి పెళ్లికూతురు సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దగుమ్మ. ఈ సీరియల్ తో తెలుగు, హిందీ భాషల్లో అభిమానులను సొంతం చేసుకుంది. ఆతర్వాత టీనేజ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఉయ్యాలా జంపాల సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన క్యూట్ పర్ఫామెన్స్ తో ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కానీ ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకోలేకపోతుంది.



# దాన్ని దాచిపెట్టా

సాయిపల్లవి.. ఈ పేరుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దక్షిణ భారతదేశం అంతటా ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఆమె అందం, హుందాతనంకి అభిమానులు ఫిదా అయిపోతుంటారు. గ్లామరస్ రోల్స్‌కి దూరంగా ఉంటూనే తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు సాయిపల్లవి. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. అదేంటో కాదు.. ఆమె జాతీయ అవార్డు అందుకోవాలని ఆశపడుతున్నారట. అందుకోసం ఓ వస్తువును కూడా దాచి పెట్టిందట ఈ సుందరి. సాయిపల్లవి నటించిన 'గార్గి' చిత్రానికి జాతీయ అవార్డు వస్తుందని అంతా అనుకున్నారు. కానీ, చివరకు నిరాశే ఎదురైంది. ఓ ఇంటర్వ్యూలో సాయిపల్లవి ఏం చెప్పిందంటే.. తనకి 21 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు వాళ్ల మామ్మ ఓ చీర ఇచ్చిందని.. అది తన పెళ్లిలో కట్టుకోమని చెప్పినట్లు సాయిపల్లవి పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత మూడు సంవత్సరాలకే తాను ఇండస్ట్రీకి వచ్చానని.. వచ్చిన తొలినాళ్లలో ఏదో ఒక ప్రతిష్టాత్మక అవార్డు అందుకుంటానని నమ్మకం ఉండేదని.. అప్పట్లో జాతీయ అవార్డు ఎంతో గొప్ప కాబట్టి అదే తనని వరిస్తుందని భావించినట్లు తెలిపారు. ఆ అవార్డు అందుకున్న రోజు తాను ఆ చీర కట్టుకుందామని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.

# అదీ నాకు దక్కిన అదృష్టం



తనకు పట్టిన అదృష్టం గురించి నటి మీనాక్షి చౌదరి చెబుతూ తెగ సంబరపడిపోతోంది. కెరీర్ ప్రారంభంలో చిన్న హీరోల సరసన నటిస్తూ మంచి బ్రేక్ కోసం ఎదురుచూసిన ఈ బ్యూటీ ఆ తర్వాత స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం రావడంతో పాపులర్ అయ్యింది. ముఖ్యంగా తెలుగులో మహేష్ బాబు కథానాయకుడిగా నటించిన గుంటూరు కారం చిత్రంలో నటించే అవకాశాన్ని పొందింది. ఆ చిత్రంలో పెద్దగా నటించడానికి అవకాశం లేకపోయినా బాగానే గుర్తింపు పొందింది. కోలీవుడ్‌లోనూ అలాంటి అవకాశంతోనే పాపులర్ అయ్యింది. నటుడు విజయ్ కథానాయకుడిగా నటించిన గోట్ చిత్రంలో ఆయనకు జంటగా నటించే అవకాశం రావడం, అందులోనూ ఈమె పాత్ర ఒక పాట, రెండు మూడు సన్నివేశాలకే పరిమితమైనప్పటికీ గుర్తింపు మాత్రం బాగానే వచ్చింది. అయితే ఈ చిత్రం నటించడానికి అంగీకరించి తొందరపడ్డాను అనే అభిప్రాయాన్ని నటి మీనాక్షి చౌదరి ఇటీవల ఒక భేటీలో వ్యక్తం చేయడం విశేషం. ఏదేమైనా సింగపూర్ సలూన్ అనే చిన్న చిత్రంతో కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి.. ఆ తర్వాత విజయ్ ఆంటోని కథానాయకుడు నటించిన కొలై చిత్రంలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ తర్వాత గోట్ చిత్రంలో దళపతి విజయ్‌కి జంటగా నటించే అవకాశం వరించింది. అదేవిధంగా దుల్కర్ సల్మాన్‌కు జంటగా నటించిన లక్కీ భాస్కర్ చిత్రం తెలుగు, తమిళ భాషల్లోనూ మంచి విజయాన్ని అందుకుంది. ఇకపోతే ఇటీవల ఈమె తెలుగులో వెంకటేష్ సరసన నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించడంతో చాలా ఖుషీలో ఉంది. కాగా నటి మీనాక్షి చౌదరి ఇటీవల ఒక భేటీలో పేర్కొంటూ గత ఏడాది తనకు చాలా ప్రత్యేకంగా గుర్తుండిపోతుందని చెప్పింది. సినిమాల్లో చాలా ఏళు ్లగా అనుభవం ఉన్న చాలామందికి వైవిధ్య భరిత కథల్లో నటించే అవకాశాలు ప్రస్తుతం లభించడం లేదని, అలాంటిది తన కెరీర్ ఆరంభ దశలోనే పలు వైవిధ్య భరిత కథల్లో నటించే అవకాశాలు రావడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది. అన్నట్టు ఇటీవల గ్లామర్ విషయంలో ఈ అమ్మడు మోతాదును పెంచిందనే చెప్పాలి.

# లవ్ ఎంటర్‌టైనర్ 'కాలగమనం'



పిపిఆర్ ఫిలిమ్స్ పతాకంపై రాజా బిరుదుల, లావణ్య రామారావు, చినబాబు ప్రధాన పాత్రధారులుగా సుధాకర్ బుర్రి దర్శకత్వంలో తెరకెక్కిన లవ్, యూత్ ఫుల్ ఎంటర్టైనర్ "కాల గమనం'. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఏపీ ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు, హరిహర వీరమల్లు నిర్మాత ఏయం రత్నం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫిలిం ఛాం బర్ సెక్రటరీ మోహన్ గౌడ్‌తో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఏయం రత్నం మాట్లాడుతూ.. 'ఈ సినిమా టైటిల్ కాలగమనం ఇప్పటి పరిస్థితు లు అనుగుణంగా ఉన్నట్టుంది. ఈ సినిమా సక్సెస్ అయ్యి నిర్మాతకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను'అని అన్నారు. చిత్ర దర్శక నిర్మాత సుధాకర్ బుర్రి మాట్లా డుతూ 'లెజెండరీ ప్రొడ్యూసర్ ఏయం రత్నం గారు మా పోస్టర్‌ను ఆవిష్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. సక్సెస్ ఫుల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఆయన చేతులు మీదుగా ఈ పోస్టర్ ఆవిష్కరణ జరగటం మాకు ఎంతో బలాన్ని ఇచ్చింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలన్ని పూర్తయ్యాయి. మార్చి చివరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం' అని తెలిపారు. హీరో రాజా మాట్లాడుతూ.. 'నేను ఈ చిత్రంలో నటించినందుకు గర్వపడుతున్నాను. ఈ చిత్రం తప్పకుండా నాకు ఓ ల్యాండ్ మార్క్ అవుతుందని ఆశిస్తున్నాను'అని పేర్కొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com